


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :178 శనివారం , అక్టోబర్ 18, 2025, పేజీలు -20 వెల :5/-


## బంద్‌కు ప్రధాన కారణం బీజేపీనే: డిప్యూటీ సీఎం

### సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్

సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు భట్టి. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టకపోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు → మిగతా2లో

## రేవంత్ హయాంలో గన్ కల్చర్..




- కేంద్ర ప్రభుత్వం స్పందించాలి..
- రేవంత్ కేబినెట్ ఆరడజను వర్గాలు..
- అవినీతి వాటాల కోసం కొట్లాట..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేంద్ర ప్రభుత్వం స్పందించాలి.. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని -2లో




## బీసీ బంద్‌కు కవిత మద్దతు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో అక్టోబర్ 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు కవిత.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన -2లో




## బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో (అక్టోబర్ 18)వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. -2లో

## ఆక్రమణల పర్వానికి హైడ్రా ఫుల్‌స్టాప్..

### రూ.110 కోట్ల విలువైన భూమికి విముక్తి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ మహానగరం నడిబొడ్డున ఆక్రమణల పర్వానికి హైడ్రా ఫుల్‌స్టాప్ పెట్టింది. సిటీలోని గోషామహల్ నియోజకవర్గం కుల్సుంపురాలో కబ్జాలను తొలగించింది. రూ. 110 కోట్ల విలువైన 1.30 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుంది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని భావించిన ప్రభుత్వం.. డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రతిపాదనలు చేస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఆసిఫ్‌నగర్ మండలం గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపూర్ విలేజ్‌లోని సర్వే నంబరు 50లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. అశోక్ సింగ్ అనే వ్యక్తి ఆక్రమణలో ఉన్న మొత్తం 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. ప్రభుత్వ భూమిని ఆక్రమించి.. అందులో షెడ్డులు వేసి విగ్రహ తయారీదారులకు అశోక్ సింగ్ అద్దెకు ఇస్తున్నట్లు తెలిపింది. దీంతో కుల్సుంపురలో ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ హైదరాబాద్ కలెక్టర్ హైడ్రాను కోరారు. ప్రజావసరాల కోసం వినియోగం -మిగతా2లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టులో విచారణ..

**ప్రభుత్వం, ఈసీకి సూటి ప్రశ్న**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, -మిగతా2లో



## మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై హైకోర్టు కీలక నిర్ణయం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ ను కొనుగోలు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. సర్వే నెంబర్ 194, 195 భూదాన్ భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసి అన్యాక్రాంతం చేశారంటూ పిటిషనర్ తరఫున లాయర్ హైకోర్టు వాదించారు. అయితే పిటిషనర్ వాదనలను ధర్మాసనం ఏకిభవించలేదు. ఈ కేసులో ఇంప్లిడ్ పిటిషన్లు , -మిగతా2లో

### కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్

## రాజకీయ ప్రస్థానం ఇదే




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు.ఇక జూబ్లీహిల్స్ అసెంబ్లీ-మిగతా2లో

## నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో అనస్థీషియా వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి తీవ్ర కలకలం రేపుతోంది. మృతుడు బీఎస్సీ నర్సింగ్ చేస్తున్న నితిన్‌గా గుర్తించారు. గురువారం విధులకు హాజరైన నితిన్.. శుక్రవారం ఉదయం ఆపరేషన్ థియేటర్లో విగతజీవిగా పడి ఉన్నాడు. ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన విద్యార్థి నిమ్స్‌లో న్యూరో సర్జరీ ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా టెక్నీషియన్‌గా ఉన్నారు. నిమ్స్‌లోనే బీఎస్సీ నర్సింగ్ చేస్తున్నాడు. అయితే మరికొద్ది రోజుల్లో ఇంటర్నెట్ షిప్ పూర్తవుతుందనుకున్న సమయంలో నితిన్ ఇలా చనిపోవడం సహచరులను షాక్‌కు గురిచేసింది. బోరబండలోని గవర్నమెంట్ హాస్టల్లో ఉంటూ నిమ్స్‌లో నితిన్ ఇంటర్న్ షిప్ చేస్తున్నాడు. -2లో

### మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ..

## నిధులు విడుదల

2

### హీరోయిన్ల ఓటర్ కార్డులు ఫేక్..

## తేల్చిన ఈసీ, కేసు నమోదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రముఖ హీరోయిన్లకు ఓటు ఉందంటూ ఓటర్ కార్డులు సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. టాలీవుడ్ హీరోయిన్లు తమన్నా, సమంత, రకుల్ ప్రీత్‌సింగ్ పేరుతో ఓటర్ల జాబితా సోషల్ మీడియాలో హల్చల్ అయింది. ఓటర్ల జాబితా సర్క్యులేషన్‌పై సిరియస్ అయిన ఎన్నికల అధికారులు..తాజాగా ఆ ఓటరు జాబితా ఫేక్ అని తేల్చారు. ఈ మేరకు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ -మిగతా2లో



## జపాన్ మాజీ ప్రధాని మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జపాన్ మాజీ ప్రధాని తొమిచి మురయామా (101) కన్నుమూశారు. ఈ విషయాన్ని జపాన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ శుక్రవారం వెల్లడించింది. మురాయామా గత కొన్నిరోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. ఆయన నైరుతి జపాన్‌లోని తన స్వస్థలమైన ఒయిటాలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు జపాన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ అధిపతి మిజుహో ఫుకుషిమా ప్రకటనలో తెలిపారు.కాగా, తోమిచి మురయామా జపాన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజాం మా నిజాన్



# బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**-మొదటి పేజీ తరువాయి:** ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

# బీసీ బంద్‌కు కవిత మద్దతు

**-మొదటి పేజీ తరువాయి:** తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టులో విచారణ..

**-మొదటి పేజీతరువాయి:** ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్? విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్?ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే.

# మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారంపై హైకోర్టు కీలక నిర్ణయం

**-మొదటి పేజీతరువాయి:** ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్లు , ఇంటర్‌లోక్యుటరీ అప్లికేషన్ పిటిషన్లు కూడా హైకోర్టు కొట్టి వేసింది. మరోవైపు భూదాన్ భూముల వ్యవహారంలో ప్రధాన కేసు విచారణ మాత్రం కొనసాగుతూనే ఉంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ప్లాట్లుగా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం ప్రస్తుతం హైకోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు.. గతంలో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు.

# నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి

**-మొదటి పేజీతరువాయి:**అయితే రాత్రి విధులకు హాజరైన నితిన్ అర్ధరాత్రి కనిపించకుండాపోయాడు. ఉదయానికి ఆపరేషన్ థియేటర్‌లో డోర్ వెనకాల అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు నితిన్. నితిన్‌ను గమనించిన హౌస్ కీపింగ్ సిబ్బంది వెంటనే నిమ్స్ సిబ్బందికి తెలియజేశారు.ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఘటనా స్థలి నుంచి తరలించారు. కాజ్ ఆఫ్ డెత్‌పై పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించడం మొదలుపెట్టారు. నితిన్ ఆఖరి సారిగా ఎవరితో మాట్లాడాడు అనే దానిపై అతడి ఫోన్ కాల్ డేటాను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు నితిన్ మృతిపై నిమ్స్ యాజమాన్యం కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులకు పూర్తిగా సహకారం అందిస్తామని యాజమాన్యం ప్రకటించింది. ఇక నితిన్ మృతితో తోటి విద్యార్థులు, సీనియర్ వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జపాన్ మాజీ ప్రధాని మృతి

**-మొదటి పేజీ తరువాయి:** కాగా, తోమిచి మురయామా జపాన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ అధినేత. ఆయన జూన్ 1994 నుంచి జనవరి 1996 వరకు సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు. రెండవ ప్రపంచ యుద్ధాన్ని ముగించిన జపాన్ బేషరతుగా లొంగిపోయి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. 1995 ఆగస్టు 15న తన దేశ దురాక్రమణకు గురైన ఆసియా బాధితులకు క్షమాపణలు చెబుతూ తొమిచి ప్రకటన చేశారు. ఈ ప్రకటన ద్వారా ఆయన ప్రసిద్ధి చెందారు. 2013 వరకు ఉన్న ప్రధానులు తోమిచి సంప్రదాయాన్ని కొనసాగించారు. యుద్ధ సమయంలో ఆసియా బాధితులకు అప్పటి ప్రధానులు క్షమాపణలు చెప్పారు. కానీ 2013లో అప్పటి ప్రధాని షింజో అబే మాత్రం పొరుగు దేశాలకు క్షమాపణలు చెప్పడం ఆపేశారు. దీనిపై ఆయన పలు విమర్శలు ఎదుర్కొన్నారు.

# బంద్‌కు ప్రధాన కారణం బీజేపీనే: డిప్యూటీ సీఎం భట్టి

**-మొదటి పేజీ తరువాయి:** దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి కార్మికుల బోనస్‌పై కాగా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేవంత్ హయాంలో గన్ కల్చర్.. హరీశ్‌రావు షాకింగ్ కామెంట్స్

**-మొదటి పేజీ తరువాయి:** వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు.

### రేవంత్ కేబినెట్ ఆరడజను వర్గాలు..

కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని ఉద్ఘాటించారు మాజీ మంత్రి హరీశ్‌రావు.

### అవినీతి వాటాల కోసం కొట్లాట..

రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. హ్యామ్ మోడల్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని హెచ్చరించారు. హ్యామ్ మోడల్ బోగస్ అని.. కమీషన్లు దండుకోవటానికే ఈ మోడల్ తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీపావళికైనా హామీలు అమలు చేస్తారని ఎదురుచూసిన ప్రజలకు మళ్లీ నిరాశే ఎదురైందని మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆక్రమణల పర్వానికి హైడ్రా ఫుల్‌స్టాప్..

**-మొదటి పేజీ తరువాయి:** ప్రజావసరాల కోసం వినియోగించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. గజం స్థలం కూడా దొరకని కుల్సుంపురలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. హైడ్రాకు ప్రజావాణిలో కూడా స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకొని కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆక్రమణలను తొలగించింది. ఈ స్థలం తన భూమిగా పేర్కొంటూ సిటీ సివిల్ కోర్టును అశోక్ సింగ్ అనే వ్యక్తి ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు చెప్పారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు రెండు సార్లు ఆక్రమణలను తొలగించారు. అయినా ఆ స్థలం ఖాళీ చేయకుండా అశోక్ సింగ్ అద్దెలు అనుభవిస్తూ వస్తున్నాడు. ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై అశోక్ సింగ్ దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై వివిధ పోలీసు స్టేషన్లలో భూ కబ్జాదారుడుగా, రౌడీ షీటర్‌గా పేర్కొంటూ పలు కేసులు నమోదయ్యాయి లంగర్‌హౌస్, మంగళహాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో అశోక్ సింగ్‌పై 8కి పైగా కేసులు నమోదయ్యాయి.అటు ఇదే ప్రభుత్వ భూమికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించింది.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ రాజకీయ ప్రస్థానం ఇదే

**-మొదటి పేజీ తరువాయి:** ఇక జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది.

### నవీన్ యాదవ్ రాజకీయ ప్రస్థానం:

హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్? యాదవ్?.. నియోజకవర్గ ఇన్?చార్జ్?గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్ బై పోల్ లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్? యాదవ్? కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. నువ్వు గెలవాలి.. అభివృద్ధి చేయాలంటూ నవీన్‌కు ఎంఐఎం సూచించింది.

# మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ.. నిధులు విడుదల

**-మొదటి పేజీ తరువాయి:** వరంగల్ జిల్లాలోని నిర్మించనున్న మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.90 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి 280.3 ఎకరాల భూసేకరణకు మొదట నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఈ ఏడాది జూలైలో రూ.205 కోట్లును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మరో రూ. 90 కోట్లు కేటాయించాలన్న హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మామునూరు విమానాశ్రయం కోసం మొత్తంగా 253 ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్? 17న మొదట రూ.205 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది. మొత్తంగా 309 మంది రైతులు, మరో 50 మంది ప్లాట్ల యజమానుల వద్ద ఈ భూమిని సమీకరించనున్నారు. పనులను వేగవంతం చేసేందుకు అధికారులు గ్రామాలవారీగా భూసేకరణ ప్రక్రియ చేపడుతున్నారు.భూ సేకరణతో నష్టపోతున్న రైతులకు ఒక్కో ఎకరానికి రూ.కోటి 20 లక్షల చొప్పున చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎయిర్?పోర్ట్?ఏర్పాటులో ఎట్టి పరిస్థితుల్లో జాప్యం జరగకూడదనే ఉద్దేశంతో రూ.205 కోట్ల నిధులను 2025 జులైలో విడుదల చేస్తూ రేవంత్ సర్కార్ ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా భూ సేకరణ కోసం రూ. 90 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడంతో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం వేగవంత కానుంది.

# హీరోయిన్ల ఓటర్ కార్డులు ఫేక్.. తేల్చిన ఈసీ, కేసు నమోదు

**-మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రముఖ హీరోయిన్లకు ఓటు ఉందంటూ ఓటర్ కార్డులు సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. టాలీవుడ్ హీరోయిన్లు తమన్నా, సమంత, రకుల్ ప్రీత్‌సింగ్ పేరుతో ఓటర్ల జాబితా సోషల్ మీడియాలో హల్చల్ అయింది. ఓటర్ల జాబితా సర్క్యులేషన్‌పై సిరియస్ అయిన ఎన్నికల అధికారులు.. తాజాగా ఆ ఓటరు జాబితా ఫేక్ అని తేల్చారు. ఈ మేరకు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సయ్యద్ యాహియా కమల్ మధుర నగర్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఎన్నికల అధికారి పిర్యాదు మేరకు 336(4), 353(1)(C) BNS సెక్షన్ల కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గత రెండు రోజులుగా జూబ్లీహిల్స్‌లో ప్రముఖ హీరోయిన్లకు ఓటు ఉందంటూ ఫేక్ ఓటర్ కార్డులు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. టాలీవుడ్ హీరోయిన్లు రకుల్ ప్రీత్ సింగ్, సమంత, తమన్నాల ఫోటోలతో ఫేక్ ఓటర్ ఐడీలు క్రియేట్ చేసి కేటుగాళ్లు ప్రచారం చేశారు. వేరే ఓటర్ల ఎపిక్ నంబర్ తో హీరోయిన్ల ఫోటోలు పెట్టి ఓటర్ ఐడీ కార్డులు తయారు చేశారు. ఈ ఓటర్ ఐడీల




ప్రచారంపై హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ వీటిని ఫ్యాబ్రికేట్ చేశారు? ఎవరు ప్రచారం చేశారు? అన్న అంశాలపై ఎన్నికల సంఘం విచారణ చేపట్టింది. సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రియాంక వెటర్నరీ గొర్ల మందుల హోల్సేల్ రిటైల్ షాప్ ప్రారంభోత్సవం

**- షాపు ఓనర్ ఎమ్మే లక్ష్మయ్య పావని దంపతులు.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 17.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో ఎమ్మే లక్ష్మయ్య పావని దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రియాంక వెటర్నరీ షాపును శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మా షాపు వద్ద పశువులకు గొర్లకు అవసరమైన మందులు సరసమైన ధరలకు



లభిస్తాయని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మే లింగస్వామి ఏమే శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య ఎమ్మే పెద్ద లక్ష్మయ్య దేశ బోయిన సూర్యనారాయణ యాదవ్ బుగ్గ బీరప్ప జక్క జంగారెడ్డి సుంకోజు చంద్రమౌళి కొండూరి భాస్కర్ బత్తిని సత్యనారాయణ మైసొల్ల లక్ష్మీనర్స్ ములుపోజు వెంకటేశం వాసు ఉలిపే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపిక పట్ల విద్యార్థులకు అభినందనలు

**-జానపద నృత్య కళా రంగంలో విద్యార్థులు రాణించాలి**

**-ఎండి.సలీం షరీఫ్ మండల విద్యాధికారి కోదాడ**

కోదాడ : అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)






సూర్యాపేటలోని బాల భవన్ లో గురువారం నిర్వహించిన జానపద నృత్య పోటీలలో జిల్లా స్థాయిలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జానపద నృత్య ప్రదర్శన లో పాల్గొని ప్రథమ బహుమతిని గెలుపొందిన బాలికలు మదీనా, ప్రవళిక, సమ్రీన్, అన్న , ఫాతిమా, మైమూన, మార్గదర్శక ఉపాధ్యాయులు ఎల్. దేవరాజు , కె.అశోక్ గౌడ్ లను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఇ. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసినారు. భవిష్యత్తులో నృత్య కళా రంగాలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి పాఠశాల, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తేవాలని విద్యార్థులను కోరుతూ మెమొంటో సర్టిఫికెట్లతో అభినందించారు.

# మంత్రి ఉత్తమ్ రహదారుల అభివృద్ధి పై దృష్టి సారించాలి

**-బి ఆర్ ఎస్ మండల నాయకుడు గోపినాయుడు**

మఠంపల్లి, అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)

హుజుర్ నగర్, మట్టపల్లి ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం ఐనదని మఠంపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకుడు నరాలశెట్టి గోపి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చౌటపల్లి, పెదవీడు, సుల్తాన్ పురం గ్రామాల వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం కాగా మరికొన్ని చోట్ల గుంతల మాయంగా మారించిన్నారు. ఈరహదారిలో వాహనాల రద్ది ఎక్కువ గా ఉండడంతో దుమ్ము ధూళి



తీవ్రంగా వస్తుండడంతో ఇండ్లలో ఉండలేక పోతున్నామని అన్నారు. నాలుగు లైన్ల రహదారి మంజూరై నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు మొదలు కాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని రోడ్డుకు మారమ్మతులైనా చేయించాలని కోరారు

# రేపు జరగబోయే శాంతియుత బందును విజయవంతం చేయాలి

**-బిసి లు అందరు ఏకతాటి పై నిలబడాలి**

**-శాంతి యుత బందుకు సహకరించి పార్టీలకు అతీతంగా బందులో పాల్గొనాలి**

**-జాతీయ బిసి సంక్షేమ యువజన సంఘం మండల అధ్యక్షులు -సంబు మహేష్**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,17)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాష్ట్రం లో 42% బిసి రిజర్వేషన్ కు కోర్టు స్టే విధించినందుకు రిజర్వేషన్ అమలు కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్,బిసి సంఘాల జెఏసి ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించిన జీవోపై అగ్రవర్ణాల కుట్రల కారణంగా హైకోర్టు స్టే విధించిందని దానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 వ తేది శనివారం రోజు బందుకు పిలుపునిచ్చారు ఈ బంధు కార్యక్రమాన్ని



జాతీయ యువజన సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ దండు వినోద్, ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శనివారం రోజు శాంతియుత బందు నిర్వహించబడుతుందని దీనిలో భాగంగా బోయినిపల్లి మండలం లో కూడా బంధు కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని ఇట్టి బంధుకు వ్యాపారవేత్తలు, విద్యాసంస్థలు అన్ని బీసీ సంఘాలు, ప్రజలు అందరూ తమ సంపూర్ణ, స్వచ్ఛంద సహకారం అందించాలని జాతీయ బిసి యువజన సంఘం బోయినిపల్లి మండల అధ్యక్షులు, సంబు మహేష్, గౌరవ అధ్యక్షులు ఏనుగుల అనిల్, ఉపాధ్యక్షులు వెంకట సాయి, ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాస్, కార్యదర్శి పెరుక మహేష్, జాయింట్ సెక్రెటరీ నేలపల్లి రాజేందర్,కోశాధికారి పబ్బల్ల అనిల్, కార్యవర్గ సభ్యులు గుంటి శేఖర్,హరికృష్ణ,లు కోరారు.

# బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

**-తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 17:

పెబ్బేరు పట్టణ కేంద్రం: తెలంగాణ రైతాంగ సమితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% శాతాన్ని చట్టంగా జీవో 9 ని విడుదల చేసింది. తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 42 శాతం చేయడాన్నీ జీర్ణించుకోలేని రెడ్డి జాగృతి సంస్థ చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు పోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెల్లదు అని కొన్ని వారాలు హైకోర్టు స్టే ఇచ్చింది. స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బందును ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వం 2018 సం"రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను కేవలం 6 శాతం ఉన్న ఓసీలకు 10 శాతం ఇచ్చారు. ఇప్పుడు 60 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. కోర్టులు మాత్రం 50 శాతమే ఉండాలని అంటున్నది 60 శాతం రిజర్వేషన్ కోర్టుల దృష్టికి రాదా? బీసీ లు 60 శాతం ఉంటే 27 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు. ఈ రకంగా దేశవ్యాప్తంగా బీసీలకు తీవ్ర అన్యాయం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాల, రాజకీయంగా బీసీ లు 70 సం. రాల విద్యలో లక్షలాది ఉద్యోగాలు, చట్ట సభల్లో నష్టపోయారు. కనీసం 50 శాతం రిజర్వేషన్ దేశవ్యాప్తంగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని 18న జరిగే బందును జయప్రదం చేయాలని, రాష్ట్రంలోని రైతులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు రాష్ట్ర బంద్ లో పాల్గొని ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# నేటిబందును విజయవంతం చేయాలని బీసీ నాయకుల పిలుపు

కామారెడ్డి ,అక్టోబర్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చినశనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు అబ్రమైన రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని బీసీ కుల సంఘ నాయకులు ఐక్యంగా ఏర్పాటు ఐక్య పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని అన్నారు అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అగ్రకుల నాయకులను హెచ్చరించారు బందుకు అన్ని వాణిజ్య వ్యాపార సంబంధ సముదాయాలను మూసివేసి బందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రమైన స్వామి తీగల తిరుమల గౌడ్ కుంచాల శేఖర్ నాగారపు ఎల్లయ్య సీతారామ మధు పాలకుర్తి శేఖర్ కడారి రమేష్ బొమ్మర శ్రీనివాస్ ఎండి షమ్మి అబ్బయ్య కలీం నహీం ఆశం



చెట్టిపోచయ బోడో కుంట రవిసి నేతల సుధాకర్ అబ్రబోయిన రాజు అబ్రబైన రాజయ్య శంకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# లైసెన్స్ తీసుకున్న తర్వాతే టపాసులు అమ్మకాలు బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ

తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 17:



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని. దీపావళి పండుగ సందర్భంగా బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాల వారు లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి అని బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ సూచించారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దనిఆయన మాట్లాడడం జరిగింది లైసెన్సులు వచ్చిన తర్వాతనే దుకాణంలో టపాకాయలు అమ్ముకోవాలని మరి అలాగే అగ్నిమాపక జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ సేఫ్టీ అత్యవసరమని సూచించారు.

# చంద్రపూర్ దీక్ష భూమిని సందర్శించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



వాంకిడి, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక): -

వాంకిడి మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం నేతలు మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా లో గల దీక్షభూమిని గురువారం సందర్శించారు. 1956 అక్టోబర్ 16న అంబేద్కర్ నేతృత్వంలో జరిగిన ద్వితీయ ధమ్మ దీక్షను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఆ సందర్భంలో మూడు లక్షల మంది బౌద్ధ ధర్మాన్ని స్వీకరించినట్టు పేర్కొన్నారు. అంతకుముందు రెండు రోజుల క్రితం నాగ్‌పూర్‌లో అక్టోబర్ 14న జరిగిన ధమ్మ దీక్షా కార్యక్రమంలో ఆరు లక్షల మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ చారిత్రక ఘటన బౌద్ధ చరిత్రలో సామాజిక విప్లవానికి నాంది పలికిందని అభిప్రాయపడ్డారు. బౌద్ధ ధర్మం సమానత్వం, మానవత్వం, జ్ఞానం, కరుణకు మార్గం అని అన్నారు. సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజి,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు, జై రాం ఉప్రే, రాజేశ్వర్ ఉప్రే, శ్యామ్ రావు దుర్గే, నాగ్ సేన్ ,దుర్గం సందీప్ ఉన్నారు.

# జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17

ప్రజల సమస్యలను వెలుగు చూపే జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్లో ఓ దినపత్రిక ఎడిటర్పై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ వరంగల్ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్ట్ నాయకులు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రజాస్వామ్యంలో పత్రికలపై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ రిజిస్ట్రార్కు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17




కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రంకు జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేయూలో తాత్కాలిక ప్రొఫెసర్గా పని చేస్తున్న పోరిక రమేశ్ తనను యూనివర్సిటీలోని అధికారులు వేధిస్తున్నారని జాతీయ ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కమిషన్ రిజిస్ట్రార్ను వివరణ కోరుతూ 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టం చేసింది.

# కాజీపేట ప్రత్యేక పర్యాటక రైలు అందుబాటులోకి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17

ప్రత్యేక పర్యాటక రైలును అందుబాటులోకి తెస్తున్నట్లు రైల్వే మేనేజర్ వెంకటేశ్ తెలిపారు. కాజీపేటలో ఈ రైలు యాత్ర ఈ నెల 26 నుంచి నవంబరు 4 వరకు ఉంటుందని పేర్కొన్నారు. యాత్రలో భాగంగా ద్వారకాదీష్ మందిరం, నాగేశ్వర జ్యోతిర్లింగ మందిరం, భేట్ ద్వారక, సోమ నాథ్ జ్యోతిర్లింగ మందిరం, సబర్మతి ఆశ్రమం సందర్శన, సూర్య దేవాలయం, రాణికి వావ్, స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం) సందర్శించవచ్చని చెప్పారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని సంపూర్ణ బంధును పాటించాలని

-బీసీ సంఘాల జేఏసీ కార్యాచరణ షురూ




తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 17.

ఈ నెల 18న జరిగే బంద్ కు సహకరించాలని కోరుతూ బోధన్ నియోజకవర్గం బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రతి టిఫిన్ సెంటర్ కు వెళ్లి కోరడం జరిగింది. బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తామని టిఫిన్ సెంటర్ యాజమాన్యాలు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ నేతలు రవీందర్ యాదవ్, సుధాకర్ చారి,అబ్బాగోని గంగాధర్ గౌడ్, సంతోష్, నాగుల రవిశంకర్ గౌడ్, అశోక్ చారి సంజుపాటేల్,నర్సింగ్ అప్ప.లక్ష్మన్ పటేల్,పవనకుమార్,శేఖర్, హన్మండ్లు చారి తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డ్ లో బీసీ కాలనీలో బాకీ కార్డులను పంపిణీ

-పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 17:

బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 5500, వృద్ధులకు వికలాంగులకు ఫించన్ల ద్వారా 44000, రైతులకు రైతు భరోసా ద్వారా 76000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు, ఉపాధి కూలీలకు రైతు భరోసా వంటివి బకాయి పడ్డారని ప్రజలు ఈ బాకీ కార్డు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు మాజీ మార్కెట్ వెయిట్ చైర్మన్ ఉన్న విశ్వరూపం శేఖర్ గౌడ్ హరిశంకర్ నాయుడు మజీద్ సొప్పురి బీచ్పల్లి మేకల ఎల్లయ్య సంబురాము ఎద్దుల సాయినాథ్ సంతోష్ వేణు, శాంతన్న రమేష్ గౌడ్ నరేష్ బసవరాజ్ గౌడ్ ఎం రాములు గోవర్ధన్ రెడ్డి నాగిరెడ్డి భారతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా డీసీసీ నూతన అధ్యక్షులు నియామకం సందర్బంగా



తెలంగాణ పత్రిక మధిర (17.10.2025)

మధిర నియోజకవర్గం నుండి ఏ బ్లాక్ మధిర, బోనకల్, ఏరుపాలెం మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నుండి ప్రతి ఒక్కరిని విడి విడిగా పిలిచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏఐసీసీ అబ్సర్వర్ మహేంద్రన్ గారి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుని ఎన్నిక పారదర్శకంగా జరగటం కోసం గ్రామస్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ నాయకుల అభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# న్యూ టీ స్టాల్ ను ప్రారంభించిన ఎస్ఐ సూరజ్



అక్టోబర్ 17 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొణిజర్ల మండలం: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వసంత పుల్లయ్య టీ స్టాల్ ను ఎస్సై సూరజ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సూరజ్ మాట్లాడుతూ కస్టమర్లకు మంచి సర్వీస్ చేసి అభివృద్ధి పొందాలని షాపు యజమానిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, షాపు యజమాని వసంత పుల్లయ్య, బంధువులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితానికి విలువ ఎంత? - 300 రూపాయల కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న మహిళలు

-ఎం.గోపాలకృష్ణ రిపోర్టర్, పెబ్బేరు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 17 పెబ్బేరు పట్టణం:

ప్రతి ఉదయం గ్రామాల నుంచి బయలుదేరే ఆటోలు, జీపులు మనకు ఒకే దృశ్యం చూపిస్తాయి వాహనం వెనుక వేలాడుతూ ప్రయాణించే మహిళలు, కార్మికులు. వీరి లక్ష్యం పెద్దది కాదు. కేవలం ఒకరోజు కూలీ 300 రూపాయలు! కానీ ఆ చిన్న మొత్తానికి బదులు వారు తమ ప్రాణాలనే పణంగా పెడుతున్నారు. ఈ పరిస్థితి చూసి మనకు సహజంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది-తప్పు ఎవరిది? పరిమితికి మించి వాహనంలో ఎక్కి ప్రయాణించే మహిళలదా? లేక వారిని ఆపకుండా, మరీ ఎక్కువగా ఎక్కించుకునే ఆటో డ్రైవర్దా? నిజానికి ఇద్దరి ఉద్దేశం ఒక్కటే- "డబ్బు." ఒకరు జీవనోపాధి కోసం, మరొకరు ఆదాయం కోసం. కూలీ మహిళకు ఉదయం బయలుదేరినప్పటి నుంచి సాయంత్రం వరకూ ఆ



300 రూపాయలే ఆశ. ఇంట్లో పిల్లల చదువు, వంట, బట్టలు, ఔషధాలు అన్నీ ఆ రోజువారీ కూలీ మీదే ఆధారపడి ఉంటాయి. ఆమెకు రోడ్డుపై ప్రమాదం గురించి ఆలోచించే సమయం ఉండదు. అదే విధంగా ఆటో డ్రైవర్కు రోజుకి ఎక్కువ సవారీదారులు అంటే ఎక్కువ డబ్బు. భద్రత, పరిమితి, ట్రాఫిక్ నిబంధనలు అన్నీ రెండో స్థానంలో పడిపోతాయి. ఇక్కడ అసలు సమస్య ఆర్థిక అసమానత. సరైన రవాణా సౌకర్యం లేకపోవడం, ప్రభుత్వ నియంత్రణ లోపం, అవగాహన లేకపోవడం ఇవన్నీ కలిపి ఈ పరిస్థితిని మరింత విషమం చేస్తున్నాయి. ఒక చిన్న ప్రమాదం చాలు కుటుంబాలే చిద్రం కావచ్చు, పిల్లలు అనాథలవుతారు, జీవితం చీకటిలోకి దిగిపోతుంది. కాబట్టి సమాజం మొత్తం ఆలోచించాల్సిన సమయం ఇది. గ్రామీణ ప్రాంతాలకు తగిన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలి. ఆటో, జీప్ డ్రైవర్లు భద్రతా పరిమితులను పాటించాలి. మహిళలు కూడా స్వయంగా జాగ్రత్తగా ఉండాలి. డబ్బు తప్పదు, కానీ జీవితం ఒక్కటే. ఆ 300 రూపాయలు మళ్లీ సంపాదించవచ్చు కానీ ప్రాణం పోయాక తిరిగి రావడం అసాధ్యం. ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు. సురక్షిత ప్రయాణమే నిజమైన గమ్యం.

# నేడు బి సి బంద్...ఎం ఆర్ పి ఎస్, స్పందన యూత్ సంఘీభావం..

మఠంపల్లి, అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)

బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో బి సి సంఘం పిలుపు మేరకు శనివారం బంద్ చేపట్టడం జరుగుతున్నదని మఠంపల్లి మండల కేంద్రంలో ఈ బంద్ ఉదయం 8.00 గంటలకు నిర్వహించడం జరుగుతున్నది ఈ బందుకు అన్ని రాజకీయ పార్టీలు వివిధ కుల సంఘాలు మద్దతు పలకడం జరిగినదని కావున మఠంపల్లి మండలంలో ఉన్న బీసీ కులాలందరూ ఈ బందులో పాల్గొని బీసీలకు 42శాతం అమలు చేయాలని అంతవరకు ఈ పోరాటం చేయాలని బి



సి హక్కులను సాధించే వరకు నిరసన కార్యక్రమాలు తెలిపి ఈ బంద్ ను జయప్రదం చేయాలని మఠంపల్లి మండల మండల రాజ్యాధికార వేదిక సభ్యులు తెలిపారు.బి సి బంద్ కు ఎం ఆర్ పి ఎస్, స్పందన యూత్ సంఘీభావం..... బి సి లకు 42శాతం రిజర్వేషన్లు వర్తింప జేయాలనీ శనివారం జరుగుబంద్ కు ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు తమ సంఘీభావం ప్రకటించారు. స్పందన యూత్ అధ్యక్షులు... భరత్ నాయక్ బి సి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ జరుగుతున్న బంద్ కు తాను సంఘీభావం తెలుపుతూ ప్రత్యక్షంగా పాల్గొంటామని యూత్ అధ్యక్షులు భరత్ నాయక్ తెలిపారు.

# ఆంధ్ర ఏజెంట్ వద్దు - లోకల్ ఏజెంట్ ముద్దు

-మొక్కజొన్న విత్తనం ఏజెంట్స్ ని ఎన్నుకొనే
-విషయంలో రైతులు జాగ్రత్త పాటించండి
-మండల వ్యవసాయ అధికారి డి. బాలాజీ

అక్టోబర్ 17 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

కొణిజర్ల మండలం. మొక్కజొన్న విత్తనం వేసుకొనే రైతులు ఏజెంట్స్ విషయంలో జాగ్రత్తలు పాటించాలి మొక్కజొన్న వేసుకొనే వారు ఏజెంట్స్ రైతుకు అగ్రిమెంట్ ఇస్తానన్న ఏజెంట్ ని మాత్రమే ఎన్నుకోవాలి కొందరు రైతులు వాళ్ళ భూమి మొక్కజొన్న సాగుకి అనువుగా వుందా లేదా అని తెలుసుకోకుండా మొక్కజొన్న వేస్తారు ఎలా చేయటం వలన దిగుబడులు బాగా తగ్గుతాయి కంపినీ ఏజెంట్స్ కూడా రైతుల భూమి సాగుకి అనుకూలంగా వుందా లేదా అని చూడకుండా విత్తనాలు ఇస్తారు. మొక్కజొన్న మేరక భూములు నీటి అవకాశం వున్నా భూములలో మాత్రమే వేసుకోవాలి దిగవ పొలాలలోఎర్ర భూములు ఇసుక భూములలో





మొక్కజొన్న విత్తనం వేసుకోవద్దు మొక్కజొన్నకు పెట్టుబడి ఎక్కువ చీడ పీడలు ఎక్కువ రైతులు అనువుగా వున్నా భూమి నీటి అవకాశం వున్నా భూమి లోని మాత్రమే వేసుకోవాలి ఏజెంట్స్ ఎన్నుకొనే ముందు రైతు తప్పకుండా తప్పకుండా లోకల్ లో వున్న వారిని మాత్రమే ఎన్నుకోవటానికి ప్రయత్నం చేయండి ఆంధ్ర ఏజెంట్స్ వచ్చి ముందుగా పెట్టుబడికి డబ్బులు ఇస్తాము అని ఆశ చూపి తక్కువ దిగుబడి వచ్చే విత్తనాలు ఇచ్చే అవకాశం వుంది ప్రతి రైతు ఎంత దిగుబడి వస్తుంది అని తెలుసుకొని కంపెనీ నుండి అగ్రిమెంట్ తప్పకుండ తీసుకోవాలి మీ దిగుబడిలో ఏమయినా నష్టం జరిగి నప్పుడు అగ్రిమెంట్ ప్రకారం మీకు వచ్చిన నష్టం కంపినీ కానీ ఏజెంట్స్ కానీ భరించి మీకు నష్ట పరిహారం ఇస్తారు అందుకే విత్తన మొక్కజొన్న వేసే ప్రతి రైతు తప్పకుండ అగ్రిమెంట్ తీసుకొని మొక్కజొన్న విత్తనం వేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు చిన్నమునగాల గ్రామములో మొక్కజొన్న వేసే రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ, ఏఈఓ సరితా రైతులు పాల్గున్నారు.

# చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా







-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 17
తెలంగాణ పత్రిక

చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, నాగార్జున నగర్, మీనాక్షి నగర్ లో 1 .15 కోట్ల రూపాయల నిధులతో మంజూరు ఐన పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడల్ మీట్ మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం ప్రాంతంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న పురాతన మీట్ మార్కెట్‌ను ఆధునిక సదుపాయాలతో మోడల్ మీట్ మార్కెట్‌గా రూపుదిద్దేందుకు సుమారు రూ.2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ



పుష్పనగేష్ మార్కెట్ స్థలాన్ని సందర్శించి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ శంకర్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈ దివ్యతో కలిసి పరిశీలనలు నిర్వహించారు. అధికారులకు ప్రణాళికలు త్వరగా సిద్ధం చేసి, పనులు ప్రారంభించాలని సూచించారు. త్వరలోనే మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని పుష్పనగేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరంగా మారిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నేడు నిరుపేదలకు నిజమైన వరంగా మారాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నియోజకవర్గంలోని అమీన్పూర్, రామచంద్రపురం, గుమ్మడిదల, జిన్నారం, పటాన్చెరు రెవెన్యూ మండలాలకు చెందిన 105 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 5 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తున్నాం. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల చేతికి చెక్కులు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నాం" అని పేర్కొన్నారు.

# చందానగర్ లో బిసి జేఏసీ ఆందోళన..

**-రిజర్వేషన్ల వ్యతిరేకులకు సద్బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ కు వినతి..**

**-బంద్ ఫర్ జస్టిస్' ను విజయవంతం చేయాలని సబ్బండ వర్గాలకు బిసి జేఏసీ పిలుపు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 17 ( తెలంగాణ పత్రిక)





తెలంగాణలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శేరిలింగంపల్లి బిసి జెఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్న వ్యతిరేక శక్తులకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం వచ్చిన నాటినుంచి నేటి వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేవలం బిసి లకు మాత్రమే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీన బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తలపెట్టిన తెలంగాణ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, బీసీ జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, సగర సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంగాధర్ సగర, జేఏసీ నాయకులు జిల్ల గణేష్, సీతారాం సగర, రామకృష్ణ సగర, అశోక్ యాదవ్, నరసింహ, శంకర్ ముదిరాజ్, బాలరాజు సగర, నారాయణ రావు, శివశంకర్, ఆంజనేయులు సగర, చింతకింది రవీందర్ గౌడ్, కుమార్ యాదవ్, చెన్నం రాజు ముదిరాజ్, చందు సగర, శివ సగర, రాము, తిరుమలేష్, అడ్వకేట్ రమేష్, అంజమ్మ, మాధవి, బిక్షపతి, వెంకట నర్సింహా రావు, రమేష్ గౌడ్, రాజు ముదిరాజ్, మధుకుమార్, పెద్ద సంఖ్యలో బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు..

# మండలంలో ఒకేరోజు 108 అంబులెన్స్ లో రెండు సురక్షిత ప్రసవాలు

వాంకిడి, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):-





వాంకిడి మండలంలో శుక్రవారం ఒకేరోజు 108 అంబులెన్స్ల సహాయంతో రెండు సురక్షిత ప్రసవాలు జరిగాయి. ఖేడేగాం గ్రామానికి చెందిన గేడం మారుబాయి (25) అంబులెన్స్ లోనే ఉదయం 5:38కు మగ శిశువుకు జన్మనిచ్చింది. ఈఎంటి నెరెల్ల శంకర్ సమాచారం మేరకు తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. ఇదే రోజు మండలం లోని ఘాట్ జనగాం గ్రామానికి చెందిన గర్భిణి రేణుక ఆడబిడ్డ కు జన్మనిచ్చింది. గర్భిణీని అంబులెన్సు లో వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటి ప్రవీణ్, పైలట్ విలాస్ అంబులెన్స్ లోనే 2 కలిసి ప్రసవం చేశారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందికి రేణుక కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

# విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచేందుకు అన్వేషిక ప్రయోగదర్శిని

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని,పరిశీలన నైపుణ్యాన్ని ప్రయోగాలు ద్వారా పెంపొందించాలనే ప్రధాన ఉద్దేశంతో ఎస్సీఈఆర్టీ ప్రప్రథమంగా అన్వేషిక ప్రయోగ దర్శిని (ల్యాబ్ మానువల్ ) ముద్రించింది.పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నేతృత్వంలో 32 మంది విషయ నిపుణులతో వీటిని రూపొందించారు.6 నుండి 10 తరగతుల వారికి ఇవి ఎంతో ఉపయోగంగా ఉండేలా తీర్చిదిద్దారు.పాఠ్య పుస్తకాల్లోని విషయాలకు అనుగుణంగా ఉండడంతో పాటు పిల్లలు ప్రయోగాలతో సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో అవగాహన పొంద దానికి ఇవి ఉపయోగపడతాయి. దశలవారీగా అన్ని జిల్లాల్లోని పాఠశాలలకు ఇవి సరఫరా కానున్నాయి. పుస్తక రచనలో రాష్ట్రంలో 32 మంది సబ్జెక్టు టీచర్లు పాల్గొనగా అందులో పెద్దపల్లి జిల్లా నుండి పత్తిపాక జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఎస్. కృష్ణ మోహన మూర్తి ఇందులో భాగస్వామ్యం అయ్యారు. ప్రయోగాల ద్వారా జీవశాస్త్రంలోని అభ్యసన సామర్థ్యాలు వెలికి తీసేందుకు ఈ ప్రయోగదర్శిని ఎంతగానో ఉపయోగపడుతుంది. పాఠ్యపుస్తకంలోని ప్రయోగశాల కృత్యాలతో పాటు అతను కృత్యాలను రూపొందించారు. ఇవి ఉపాధ్యాయులకు విద్యార్థులకు అర్థమయ్యేలా సులభ పద్ధతిలో రూపొందించానని జీవశాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణ మోహన మూర్తి తెలిపారు.

# ప్రజల పక్షాన హెచ్.ఆర్.సి.ఐ. పోరాటం

**-జాతీయ అవార్డు గ్రహీత రాజేందర్ కుమార్**

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)



ప్రజల పక్షాన వారి హక్కుల కోసం పోరాటం చేసేందుకే హెచ్.ఆర్. సి.ఐ.స్థాపించి దిగ్విజయంగా కొనసాగిస్తున్నట్లు జాతీయ అవార్డు గ్రహీత,హెచ్.ఆర్.సి.ఐ. జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ అన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా 3 వ వార్షికోత్సవ సభ సందర్భంగా పెద్దపల్లి జిల్లా తరపున పలువురికి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డులు అందుకోవడం చాలా సంతోషకరమని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హెచ్ఆర్సిఐ వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్ గతంలో భారత సైన్యంలో పనిచేసిన అనుభవంతో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను చూసి ప్రజలకు సామాన్యమైన న్యాయం, కనీసం న్యాయం అందుబాటులో లేకపోవడం, ప్రజలకు తమ హక్కులను గురించి కనీస అవగాహన లేకపోవడం చూసి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థను స్థాపించారని పేర్కొన్నారు.మాదాసు చారేంద్ర, మాదాసు నగేష్ సహకారంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సుమారు 8000 మంది సభ్యులతో ఈ సంస్థను మూడు సంవత్సరాలుగా దిగ్విజయంగా నడిపిస్తున్నారని తెలిపారు. హెచ్ఆర్సిఐ సంస్థకు అనుబంధంగా క్రౌన్ హ్యూమన్ రైట్స్ దినపత్రికను స్థాపించి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పట్ల గళం విప్పడానికి నిత్యం విలేకరులతో అందుబాటులోకి యాప్ ను తీసుకురావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సిఐ అడిషనల్ జనరల్ సెక్రెటరీ బొంకూరి కైలాసం, క్రౌన్ హ్యూమన్ రైట్స్ దినపత్రిక తెలంగాణ సబ్ ఎడిటర్ బోయిని ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీనివాస్,ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగమూర్తి, జాగటి శాంతమ్మ,ఆరే లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కి ఆహ్వాన పత్రం అందజేత



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి తన కుమారుడు అనీష్ రెడ్డి వివాహానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కి ఆహ్వాన పత్రాన్ని కుటుంబ సమేతంగా అందజేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి వెంట ఆయన సతీమణి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# హిల్ ఇంటిగ్రేడిల్ స్కూలును ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన హిల్ ఇంతేగారల్ స్కూల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా నిర్వహకులు శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం చేయాలి

**-టీ.ఆర్.పి.నాయకుల పిలుపు**




పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఇచ్చిన రాష్ట్ర బీసీ బందును విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గుండవేన స్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త బందులో భాగంగా జిల్లాలో బీసీ సంఘాలు, మేధావులు,వ్యాపార, వాణిజ్య సంస్థలు, కార్మిక, కర్షక, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీసీల సత్తాను చాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుందామని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు కాసిపేట ఉదయ్,నాయకులు అడ్డూరి గంగారం,నాంపల్లి శివదాస్, బొప్పు జాషువా,ఉమ్మల రాజేందర్,పోలుదాసరి రాజయ్య, రాజశేఖర్,భూపెల్లి ప్రసాద్, కాంపల్లి మారుతి,ఇందారపు రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కె షరీఫ్ మ్యారేజ్ రిసెప్షన్ లో

**-పాల్గొన్న సూరంపల్లి, కోసూరు**



అక్టోబర్ 17 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం: ఎస్ కె.షరీఫ్ మ్యారేజి రిసెప్షన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ సర్పంచ్, మాజీ వైరా మార్కెట్ చైర్మన్, ప్రజెంట్ పార్లమెంట్ ఎల్డిఎం కన్వీనర్ సూరంపల్లి రామారావు, వైరా మాజీ ఆత్మ కమిటి చైర్మన్ కోసూరి శ్రీను, వైరా ఏఎంసి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొనకంచి మోష తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ ను విజయవంతం చేయండి కొమిరే వెంకట సాయి



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 17, తెలంగాణ పత్రిక

నేడే బీసీ బందును విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘం యువజన విభాగం వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు కొమిరె వెంకట సాయి గౌడ్ ఆదేశించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య గారి పిలుపుమేరకు బీసీ బందును విజయవంతం చేయండి, బీసీల హక్కుకై ఇటీవల కాలంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హైకోర్టు స్టే ఇచ్చిన దానికి వ్యతిరేకంగా రేపటి బీ బీసీ బందును ప్రతి ఒక్కరు కూడా పాటించాలి అలాగే మండలంలోని వాణిజ్య వ్యాపారులు విద్యాసంస్థలు కూడా రేపటి బందులో పాల్గొనవలసిందిగా కోరడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, అక్టోబర్ 17,(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పీటలపై పాల్గొన్న దంపతులు చికూరు వంశీ వాని దంపతులు, అత్తులూరి వెంకటప్రసాద్ రమాదేవి దంపతులు వారలు పాల్గొన్నారు. దేవాలయం నిత్య అన్నదానంలో 130 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

-సంతోషం వ్యక్తపరచిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక.



ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా పోటీకి అర్హులే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించడం ఎంతో సంతోషించదగ్గ విషయం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు పోటీ చేయరాదని గత ప్రభుత్వంలో అమలులో ఉన్న నిబంధనను సవరించాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ పెద్దగోల్కొండ గ్రామంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ముగ్గురు పిల్లలు ఉన్న నాయకులకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించడం పట్ల సంతోషంగా ఉందంటూ ఈ రోజు నాయకులకు ఎంతో శుభదినం అని అనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు ఇది చాలా కాలంగా మనం కోరుకున్న మార్పు నేడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రజాప్రతినిధుల్లో ఆనందాన్ని కలిగించింది అని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

# ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్ కరాటే 16 17 అమ్మాయిలు అబ్బాయిలు ములుగు జిల్లా గిరిజన భవన్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17




అబ్జర్వర్ రాజు ఈ కార్యక్రమం మాట్లాడుతూ 16 న బాలికలు పాల్గొంటారు 17న బాయ్స్ పాల్గొంటారు 28 కిలోల నుండి 80 కిలోల వరకు పాల్గొనవచ్చు మొదటి స్థానాన్ని గెలిచిన వాళ్లను స్టేట్ లెవెల్ కి వెళ్తారు అబ్జర్వర్ రాజు తెలిపారు ముఖ్య అతిథులు డివో ప్రిన్సిపాల్ ఎస్ఐ పిటి మాస్టర్స్ మాస్టర్ ప్రారంభించారు. మైనస్ 42 కేజీ లో సుమారు ఐదు రౌండ్లు గెలిచి గోల్డ్ మెడల్ సాధించిన శ్రావ్య శ్రీ మాన్ ఫోర్ట్ స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ సీనియర్ కరాటే మాస్టర్ రామ్మోహన్ రెడ్డి అన్వర్ విశ్వనాథ్ పేరెంట్స్ అభినందించారు.

# అన్నారు గూడెం గ్రామంలో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

తల్లాడ,( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 17





అన్నారు గూడెం గ్రామంలో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నవభారత్ ఐ సెంటర్ వారి సౌజన్యంతో, తల్లాడ విజన్ టెక్నీషియన్ వినోద ఆధ్వర్యంలో, గ్రామస్థుల సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజల నుండి 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 100 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మా గ్రామాన్ని ఎన్నుకొని సేవలందించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కి మరియు వారి డాక్టర్ల బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు, తెలిపారు. ఈ శిబిరంలో సేవలందించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ బృంద సభ్యులు అడ్మినిస్ట్రేటర్ శ్రీ దేవి చంద్రరావు విజన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీ సాయి తేజ విజన్ టెక్నీషియన్ శ్రీమతి రాయపాటి వినోద, స్నేహ చైతన్య విజయలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి సారిక గ్రామస్థులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆ.పతి వెంకట రామారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, చింతల నరేష్, గాదె కృష్ణారావు,పెరిక కిరణ్,తమ్మిశెట్టి కృష్ణ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తంబళ్ల రమేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 18న బీసీ బందుకు సంపూర్ణ మద్దతు

-బీసీల పట్ల బిజెపి,బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ

-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ,ఈనెల18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని శుక్రవారం రోజున కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,బి సి లకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు.ఈనెల18న జరిగే బందులో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.42% శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందన రాలేదని తెలిపారు.ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్ ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు.బిజెపి తీరు ఇలా ఉండగా,గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు గజనావేన సదయ్య ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్లు మార్కెట్ డైరెక్టర్లు మాజీ జడ్పీటీసీ లంక సదయ్య లు,ఎంపీపీ లు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డి సి సి అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు

వాంకిడి, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):





వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవికి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ విశ్రాంతి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి డా. నరేష్ కుమార్ కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నారాయణ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మండల మాజీ మాలి సంక్షేమ సంఘంలో చిన్న స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు సామాజిక సేవలో విశేష గుర్తింపు పొందారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో నడుస్తూ వాంకిడి ప్రాంతంలో పార్టీకి ప్రధాన నేతగా నిలిచారు. సీనియర్ నాయకుడిగా నారాయణ కు పార్టీలో విశ్వసనీయత, అనుభవం సమపాళ్లలో ఉన్నాయి. జిల్లా పార్టీ బాధ్యతల కోసం ఆయన అనుభవం, ప్రజల్లో అతనికి ఉన్న ఆదరణ కీలకంగా మారింది.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

-యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా జనరల్ బాడీ సమావేశం శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో జరిగింది. ఇందులో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హమాలీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడానికి హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని,పి ఎఫ్,ఈ.ఎస్.ఐ.అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెంచాలని, తాడు మామూలు తప్పకుండా ఇవ్వాలని,ఈ అంశాలపై జిల్లా అధికార యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.లేకుంటే రాబోయే రోజుల్లో హమాలీ కార్మికులను సమీకరించి జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్,హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య, నాయకులు గంగయ్య, సత్తయ్య, తిరుపతి, శంకరయ్య, రాజవెల్లి, నంబయ్య, బుర్ర రమేష్, శ్రీనివాస్,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు తుడుం దెబ్బ మద్దతు

-తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ స్టేట్ ప్రెసిడెంట్ రవీందర్

కరీంనగర్ అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక) :




స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు తీసుకువచ్చిన G.O. నంబర్ 9 ఆర్డినెన్సుపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో, బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నిరసనలకు తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ బలమైన మద్దతును తెలుపుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ మాట్లాడుతూ “బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయం. జనాభా ప్రాతిపదికన వర్గీకరణ జరిగి, ప్రతి రంగంలో న్యాయమైన భాగస్వామ్యం ఉండాలి. అదే లక్ష్యంగా తుడుం దెబ్బ బీసీ ఉద్యమానికి బలమైన మద్దతు ఇస్తోంది.” 1952లో రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల ద్వారా కొంత సామాజిక ఉపశమనం సాధ్యమయినా, ఇంకా పూర్ణ సామాజిక న్యాయం జరగాల్సి ఉంది. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో వెనుకబడిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని తుడుం దెబ్బ అభిప్రాయం వ్యక్తం చేసింది. 42% రిజర్వేషన్ సాధన కోసం బీసీ సంఘాలు చేపడుతున్న అన్ని కార్యక్రమాలను తుడుం దెబ్బ అండగా నిలబడి ఉంటుందని తెలిపారు.

# జాగృతిలో బారి చేరికలు

**కరీంనగర్, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక) :**

కరీంనగర్ నగరంలోని 24వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి కార్యక్రమానికి యువత, మహిళల నుండి విశేష స్పందన లభించింది. బీసీ కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, డ్రైవింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు, మహిళలు జాగృతిలో చేరారు. జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ నూతన సభ్యులకు జాగృతి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, “తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సంస్థ బలోపేతం అవుతోంది. యువత జాగృతిలో చేరడం సానుకూల పరిణామం” అని పేర్కొన్నారు. 2008లో కవిత జాగృతిని స్థాపించి, బతుకమ్మ వంటి



పండుగలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో బతుకమ్మను విస్మరించి హడలతద్దిని ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించిన కవిత, తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు ముందుండారని హరిప్రసాద్ వివరించారు. మహిళా రిజర్వేషన్ కోసం ఢిల్లీ వేదికగా కవిత పోరాటం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా కవిత నిర్వహిస్తున్న రౌండ్‌టేబుల్ సమావేశాలు బీసీ సమాజాన్ని చైతన్యం చేశాయని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుండి కవిత జాగృతి జనం బాట పేరుతో జిల్లాల పర్యటన ప్రారంభించనున్నారు. 31, నవంబర్ 1 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో పర్యటించి, మేధావులు, కళాకారులు, విద్యార్థులు, మహిళలు, యువతతో సమావేశమై అభిప్రాయాలు తెలుసుకోనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ సూచనలు దోహదపడతాయని హరిప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకాష్, సాయి, రాజు, ప్రభాకర్, మీట్టు, రఘు, శోభన్, అక్షయ్ తదితరులు జాగృతిలో చేరగా, అంకం శివరాణి, మేకల తిరుపతి, ఎం.ఏ. రాజి, గాలిపెల్లి రత్నాకర్, శ్రీరాముల రమేష్, కొత్తూరు రఘు, పూసాల పవన్, గర్శకుర్తి విద్యాసాగర్, అపర్ణ వంటి నాయకులు పాల్గొన్నారు.

# 100 మంది భక్తుల పాదయాత్రకు ఆశీర్వాదం

**సంగారెడ్డి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ వర్షాషాయం రావు, పటాన్చెరువు రామచంద్రపురం లోని బీహెచ్ఈఎల్ అయ్యప్ప దేవాలయం నుండి శబరిమల దర్శనం పాదయాత్రగా బయలుదేరిన 100 మంది అయ్యప్ప భక్తుల స్వామి భక్తులను శుక్రవారం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి మనిషిని మంచితనాన్ని దారిలో నడిపిస్తుందని అయ్యప్ప స్వామి భక్తుల తపన సమాజానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. భక్తులు



స్వామియే శరణం అయ్యప్ప అని నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప స్వాములు చేసేటటువంటి భక్తి 40 రోజులలో స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తి పరవశంతో భక్తులు ఉంటారని అలాంటప్పుడు భక్తులను శబరిమలై దర్శనం పాదయాత్ర చేయించడం నా యొక్క బాధ్యతని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు భక్తులు నినాదాలతో ఆధ్యాత్మిక వాతన మరణం నెలకొంది.

# బీసీ బిల్లుకు గవర్నర్ సంతకం చేయాలని, రేపటి బంద్ ను జయప్రదం చేయాలని

**-అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు**

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ అక్టోబర్ 17 ( తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం: స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఈరోజు ఉదయం 11 గంటలకు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ బిల్లును అమలు చేయాలని, గవర్నర్ సంతకం చేయకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. సమావేశానికి కంచర్ల జములయ్య అధ్యక్షత వహించగా, జాతీయ బీసీ సంక్షేమ



సంఘం జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రజాక్, కాసుల వెంకట్, జర్నలిస్టు మీడియా అధ్యక్షులు ఇమ్మంది విజయ్, ఇమ్మంది ఉదయ్‌కుమార్, చిటికెన ముసలయ్య, గొల్లపల్లి దయానంద్, మద్దెల శివకుమార్, అల్లి శంకర్, వంగ వెంకట్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు నాయకులు మాట్లాడుతూ, బీసీ బిల్లుకు గవర్నర్ సంతకం చేయాలని, రేపు జరగబోయే బంద్‌లో అందరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హక్కు సాధించే వరకు నిరంతర పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మంగపేట ఎమ్మార్వో కాయలయం ముట్టడి

**మంగపేట, అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి మీద దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి మంగపేట మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మంగపేట మండల ఇంచార్జ్ ఏంపెల్లి శంకర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ములుగు జిల్లా చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో



రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈదాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహం పూరితంగా ఈ దాడికి తెగబడ్డారు దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలని ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థలో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం మంగపేట ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో..ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు ఎల్ పి పెద్ద శ్రీను మాదిగ విహెచ్పిఎస్ నాయకులు వెంకన్న రఘు శీను రాజు మహేందర్ కార్తీక్ సంపత్ సుధాకర్ సమ్మక్క లత తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ కు జాతీయ మాల మహానాడు సంపూర్ణ మద్దతు

**-జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య**

**మంగపేట,అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)**

అశాస్త్రీయ విధానాలతో రాజ్యాంగ విరుద్ధంగా ఆర్డినెన్సు ,జీవోలు, బిల్లులు తీసుకురావడం అవి కోర్టులలో నిలబడకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా బీసీలకు అన్యాయం చేస్తుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య అన్నారు.కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ బీసీలను తమ రాజకీయ అవసరాల కోసం,అధికారం కోసం ఉపయోగించు కుంటున్నవి బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రాజకీయ,విద్య ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాలు చేసి తొమ్మిదొవ షెడ్యూల్ ప్రకారం బీసీల రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలి ఐదు శాతం జనాభా ఉన్న ఓసీలు 17 శాతం ఉన్న ఎస్సీలు తొమ్మిది శాతం ఉన్న ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్న 52 శాతం ఉన్న బీసీలకు 42 శాతం కోట ఉండడం ఏమాత్రం తప్పు కాదని అన్నారు. కావాలని ప్రభుత్వాలు బీసీలను మోసం చేసి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నేడు జరగబోయే బంద్ లో మాల మహానాడు కార్యకర్తలు జిల్లా నాయకులు మాల సోదరులందరూ విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య పిలుపు నిచ్చారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 17**

జడ్పీఎచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో పోలీస్ శాఖ వారిచే సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు మురళి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చిన ఎలాంటి లింక్ ఓపెన్ చేయకూడదని, ఇంట్లో తల్లిదండ్రుల ఫోన్ వాడేటపుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఒకవేళ ఏదైనా సైబర్ క్రైమ్ జరిగి మన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్లైయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్ మరియు బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్, జలీల్ పాల్గొన్నారు.

# స్వయంకృషే యువతకు శ్రీరామరక్ష

**-కడ్తాల్ మాజీ జెడ్పిటిసి,రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్...**



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)**

యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశంలో అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ ను రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో టెంట్ హౌస్ వ్యాపారం ప్రారంభించిన సురేష్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ నాయకులు పాండు నాయక్ శీను నాయక్ భీమన్ నాయక్ శంకర్ నాయక్ పాండు నాయక్ రాజు నాయక్ మదన్ లాల్ అర్జున్ సేవ్య సక్రు లక్ష్మణ్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు..ప్రణవ్..



**హుజురాబాద్ అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)**

శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లేరేషన్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం అమలు చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని పూర్తి చేశామని,ఈ మేరకు ప్రభుత్వం ఇంటింటి కులగణన సర్వేను పక్కాగా చేశామని,అనంతరం శాసనసభలో బీసీ బిల్లులను ఆమోదించామని,లోకల్ బాడీ ఎన్నికల్లో వాటిని అమలుచేసేందుకు ప్రత్యేక జీవో కూడా విడుదల చేశామని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే గవర్నర్,రాష్ట్రపతి దగ్గరికి పంపిన బీసీ బిల్లులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మాత్రమే ఉందని దానికోసం కోర్టులో కూడా బలమైన వాదనలు వినిపించామనీ అన్నారు.

# బీసీ బందుకు పూర్తి మద్దతు

**-బిఆర్ఎస్ కద్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి...**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం నేతలు తెలిపారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా బంద్ చేపడుతున్న బీసీ సంఘాలకు సర్పంచుల సంఘం మద్దతు సంపూర్ణంగా ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు విద్య,ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు చట్ట బద్దంగా బీసీలకు అందించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాలు రేపు చేపడుతున్న బందు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సర్పంచుల జెఏసి అధ్యక్షుడు యాదయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,వివిధ మండలాల అధ్యక్షులు శారద,బీరప్ప,అంజయ్య గౌడ్, రాజేందర్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 18న పల్లె పట్నం అంతా బంద్
## కావాలే బంద్ లో ఊరువాడా కదలాలి

**- తెలంగాణ బీజేపీ యువ నాయకులు బోల్గం దివాకర్ గౌడ్**

ఊరుకొండ అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)



వార్డు మెంబర్ నుండి మంత్రుల వరకు బంద్ లో పాల్గొనాలి.బందులో కుల వృత్తుల ప్రదర్శనలు నిర్వహించాలని.శనివారం రోజు 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బందులో పల్లె పట్నం బందు జరగాలని ఈ బందులో ఊరు వాడ కదలాలని బొల్గం దివాకర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు పెట్రోల్ బంకులు సినిమా థియేటర్లు పూర్తిగా రవాణా వ్యవస్థ హాస్పిటల్స్ అంబులెన్సు తప్ప మిగతా అన్నిటిని మూసివేసి బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి సహకరించాలని వారు కోరారు.బీసీ రిజర్వేషన్లు సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

## బిసి సంఘాల బంద్ ను విజయవంతం చేయండి

**- నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్..**




నర్సంపేట అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపటి బంధు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మద్దతుగా పాల్గొంటుంది..గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో బీసీలను విద్యాలో రాజకీయపరంగా అణిచివేస్తూ.. బీసీలను రాజకీయంగా వాడుకొని కాంగ్రెస్ పార్టీ కాలం గడుపుకుంటూ వచ్చింది..బీసీ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ వచ్చేవరకు ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు..నాడు మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ ఉద్యమం మాదిరిగానే.. బీసీ రిజర్వేషన్ బిల్లును ఢిల్లీ దాకా తీసుకెళ్లి రిజర్వేషన్ బిల్లును సాధించుకోవాలి..బిసి విద్యార్థులతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాటకాలు ఇక బీసీల ముందు చెల్లవు..ఈ సందర్భంగా నర్సంపేట పట్టణలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలు - విద్యాసంస్థలు ఈ యొక్క బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరుతున్నానుము..

# కపాస్ కిసాన్ మొబైల్ యాప్ గురించి రైతులకు అవగాహన సదస్సు

కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 17



శుక్రవారం రోజున కథలాపూర్ మండలం లోని దూలూరు,దుంపేట, కలికోట, భూషణ్రావుపేట్, గంభీపూర్ గ్రామాలలో పత్తి పంట అమ్మకానికి సంబంధించి కపాస్ కిసాన్ మొబైల్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పత్తి పండించిన రైతులు తమ పత్తిని సి సి ఐ కి (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అమ్మాలంటే ముందుగా రైతులు వ్యక్తిగతంగా "కపాస్ కిసాన్ "అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి స్లాట్ బుక్ చేసుకుని స్లాట్ బుక్ అయిన తేదీకి మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లగలరు. స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేని వారు ఫోన్ నెంబర్ అప్డేషన్ కోసం మీ వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి ఫోన్ నెంబర్ ను అప్డేట్ చేసుకోగలరు.మరియు వరి పంట కోతలకు సంబంధించి ముందస్తు జాగ్రత్తలు రైతులకు తెలియజేయడం జరిగింది. వరి పంట కోసేటప్పుడు హార్వెస్టర్ యొక్క ఆర్ బ్లోయర్ ఆన్ లో ఉంచి 17-20 ఆర్ పి ఎం ఉండేలాగా చూసుకోవాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యోగితా గారు ,ఏఈవోలు సంధ్యారాణి, మౌనిక, .సుష్మ శ్రీ, .శేఖర్,. హరీష్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ బాధ్యతగా చూడాలి

**-గడ్డమీది బాలరాజు గౌడ్**
**-జర్నలిస్టులకు కార్పొరేట్ వైద్యం కల్పించాలంటూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుల డిమాండ్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:



వర్కింగ్ జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వారని, వారి ఆరోగ్య భద్రతను ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కార్పొరేట్ వైద్య సదుపాయం అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టీయూడబ్ల్యూజే యూనియన్ సర్వ సభ్య సమావేశం నూతన కమిటీ ఎన్నికలు గురువారం సూరారం లోని వీఐపీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలరాజు గౌడ్ మాట్లాడుతూ "జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. జర్నలిస్టుల పక్షపాతిగా పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే సంఘం తమదేనన్నారు. ప్రతి సభ్యుడు సంఘం పట్ల గర్వం కలిగి ఉండాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ప్రభుత్వంపై ఆందోళన చేపడతామని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శేఖర్, వెంకట్, సీనియర్ జర్నలిస్టులు ఓ లింగస్వామి, రామకృష్ణారెడ్డి, సిరిగిరి శ్రీనివాస్, నాగేంద్ర చారి, రామారావు, అనిల్, గౌస్, లాలయ్య, నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవం ఈ సమావేశంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా -గోలిపల్లి దయాకర్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు-సాయిబాబా ఉపాధ్యక్షులు -సీతారామ రావు, కలికి మూర్తి, శ్రీధర్, సురేష్ ప్రధాన కార్యదర్శి - రెడ్డె బోయిన మల్లేష్ యాదవ్ కార్యనిర్వాహక కార్యదర్శులు -బేరోజు రణదేవ్, శేషారెడ్డి సంయుక్త కార్యదర్శులు - శ్రీనివాస్, ప్రవీణ్, ఎల్లంపల్లి నర్సింహులు, అన్వర్ కోశాధికారి - శివ శర్మ సలహాదారులు -శేఖర్ గుంటూరు, గౌస్ మొయినుద్దీన్, నాగేంద్ర చారీ, కె. వెంకట్, లాలయ్య, సిరిగిరి శ్రీనివాస్, కుంట అనిల్ కార్యవర్గ సభ్యులు- లక్ష్మణ్, సంతోష్, ఎండి లియాకత్ అలీ, గ్రంధాలు, నవీన్ రాజు, సంతోష్ లు ఎన్నికయ్యారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం టిఆర్ఎస్ బంద్కు మద్దతు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)
న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లాలో 42% బిసి రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 18న చేపట్టిన రాష్ట్రవ్యాప్త బందుకు టిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. జిల్లా ప్రజలు వ్యాపారవేత్తలు విద్యార్థులు సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. బిసి శ్రేయస్సు కోసం సమాజ అభివృద్ధి కోసం ఈ శాంతియుత నిరసన అవసరమని, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు టిఆర్ఎస్ మద్దతు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి చేస్తామన్న హామీలు ఒకటి కూడా చేయకపోవడం ప్రజల్లో అనుమానం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ అంటేనే కతం కరో అని నినాదంతో టిఆర్ఎస్ ముందుకు వెళ్లాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. 18న నిర్ణయం నిర్వహిస్తే అన్ని విధాలుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇది కాంగ్రెస్ యొక్క కుట్ర అని ఆయన నిజమైన వాతావరణంలో కాంగ్రెస్ చేస్తున్నటువంటి కుట్ర కుతంత్రాలకు ఎవరు భయపడేది లేదని మనం యధావిధిగా రిజర్వేషన్లు ఇచ్చిన లేకున్నా మన పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన తెలపడం జరిగినది.

# పత్తి మద్దతు ధరల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**-మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక-జితేందర్ రెడ్డి**

వెల్గటూర్ అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)



వెల్గటూరు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరల యొక్క వాల్ పోస్టర్ ని మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి చే విడుదల చేయడమైనది .వారు మాట్లాడుతూ 2025-26 సంవత్సరం గాను పత్తికి మద్దతు ధర క్వింటాల్ గాను 8110 /- రూపాయలు కలదు. రైతులు పత్తిని మరియు ఇతర ధాన్యములను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరలను పొందగలరు.రైతులు తమ పత్తిని అమ్ముకొనుటకు ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన కిసాన్ యాప్ ను వినియోగించి వారి మొబైల్ నుండి పత్తి పంటను నమోదు చేసుకోవాలని తెలియజేయడమైనది.ఈ యాప్ ద్వారా పంట నమోదు చేసుకోలేనిచో సి సి ఐ వారు పత్తి కొనుగోళ్ళు చేయరు. తేమ శాతం 8 % నుండి 12% మించకుండా ఉండవలెను మరియు నాణ్యమైన పత్తిని తీసురాగలరాని చెప్పారు.ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ గుండాటి గోపికా-జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి , పాలకవర్గ సభ్యులు , సప్ప లింగయ్య , ద్యావ మహిపాల్ రెడ్డి , జూపాక ప్రవీణ్, గుండాటి సందీప్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# " సనాతన ధర్మ పునరుజ్జీవన యాత్రకు కుత్బుల్లాపూర్ ఆత్మీయ స్వాగతం"

**-శృంగేరీ పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ దంపతులు**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:





సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్యం విస్తరణ లక్ష్యంగా శృంగేరీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో సాగుతున్న "ధర్మ విజయ యాత్ర"కు కుత్బుల్లాపూర్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ దంపతులు ఈ యాత్రలో పాల్గొని స్వామి వారి దివ్యాశీస్సులను పొందారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతోపాటు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో శృంగేరీ శారదా పీఠం చేపట్టిన "ధర్మ విజయ యాత్ర" శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి ఎన్సీఎల్ కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కుటుంబసమేతంగా పాల్గొని మహాస్వామి వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం జగద్గురుల అనుగ్రహభాషణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు స్వామి వారి దివ్యాశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ు వేదాలు, శాస్త్రాలు, ఉపనిషత్తులపై విశాలమైన పరిజ్ఞానం కలిగిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి మా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి రావడం గర్వకారణమని అన్నారు. "ఈ ధర్మ విజయ యాత్ర ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం, సత్సంకల్పాలు, సద్గుణాల వికాసానికి దోహదం చేస్తుంది. మనలోని సనాతన విలువలను గుర్తు చేసే ఈ యాత్రతో సమాజంలో ఆధ్యాత్మిక ఉద్ధరణ సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాచర్ల హైందవి-రవిచంద్ర శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మా రెడ్డి, కె.వెంకట రాంరెడ్డి, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శిరీష ప్రవీణ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా భరోసా ద్వారా చట్టాల గురించి ప్రజలకు వివరిస్తున్నాం

-గతంతో పోలిస్తే నేరాలు తగ్గుదల ఉన్నది.
-ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యం.
-మఠంపల్లి ప్రాంతంలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దు పై ప్రత్యేకంగా నిఘా ఉంచాం.
-మఠంపల్లి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ సందర్భంగా వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

మఠంపల్లి, అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)






సూర్యాపేట జిల్లా పోలీస్ స్టేషన్ ల వార్షిక తనిఖీలలో భాగంగా ఈరోజు మఠంపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ సూచించారు. అనంతరం సీసీ కెమెరా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, కేసుల దర్యాప్తు పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భద్రత, అంతర్రాష్ట్ర సరిహద్దులపై నిఘా, అక్రమ రవాణా, ఫిర్యాదుల నిర్వహణ, డయల్ 100 కాల్స్ పై స్పందన, పాత నేరస్తులు,రౌడీషీటర్ల కదలికలపై నిఘా మొదలగు అంశాలను పరిశీలించారు.. సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఉత్తమమైన పారదర్శకమైన వేగవంతమైన సేవలు అందించాలని కేసుల దర్యాప్తును వేగంగా నిర్వహించాలని కోర్టులతో సమన్వయంతో పని చేస్తూ త్వరితగతిన శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఒత్తిడి లేకుండా పనిచేయాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గతంతో పోలిస్తే నేరాలు తగ్గుముఖం పట్టాయని రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు తగ్గాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని మఠంపల్లి ప్రాంతంలో 50 కి పైగా సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని అన్నారు. మఠంపల్లి అంతర్రాష్ట్ర సరిహద్దు ఉన్నందున ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాము, జిల్లాలోకి వచ్చి పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నాము అసాంఘిక వ్యక్తులు అనుమానిత వ్యక్తులు ఉంటే వారి వివరాలు పక్కగా నమోదు చేస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో సన్న వడ్లకు సబ్సిడీ ఉన్నందున ఇతర రాష్ట్రం నుండి జిల్లాలోకి అక్రమంగా ధాన్యం దిగుమతి చేయకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిశ్రమలు అధికంగా ఉండడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు కూలి వారు వస్తుంటారు వీరి వివరాలను పక్కాగా నమోదు చేస్తూ వారి సమస్యల పట్ల వారి భద్రత పట్ల కృషి చేస్తున్నామన్నారు. నేరాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా కృషి చేస్తుందని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, హుజుర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, మఠంపల్లి ఎస్సై బాబు, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సిసి సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ సుమన్, కానిస్టేబుల్ అంజి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్షకుర్తిలో అదుపు తప్పిన లారీ

-కరెంట్ స్తంభాన్ని ఢీ, తెగిపడిన విద్యుత్ తీగలు



గంగాధర అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):

శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం తప్పిన ఘటన గంగాధర మండలం, గర్షకుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... రహదారిపై వెళు_న్న ఓ లారీ అకస్మాత్తుగా అదుపుతప్పి గోడను ఢీకొని, పక్కనే ఉన్న కరెంట్ స్తంభాన్ని తాకింది. ఈ ఘటనలో స్తంభం విరిగి లారీపై పడింది. దీంతో విద్యుత్ తీగలు తెగిపోవడం వల్ల గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదృష్టవశాత్తు ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవ్వరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్థానికులు వెంటనే గంగాధర పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు మరియు విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## నూతన రిషిక ఎనర్జీ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన

-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..



నర్సంపేట అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణం అంబేద్కర్ సెంటర్ లో మేనేజర్ రమేష్ గౌడ్ మరియు బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ గుగులోత్ నరేష్ ఏర్పాటు చేసిన రిషిక ఎనర్జీ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, సీనియర్ నాయకులు పోనుగోటి రవీంద్ర చారి, ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి మాస్ శివ, చేను నరేష్, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ ,పల్లకొండ శ్రీనివాస్, జూలూరి మనీష్,ఎర్ర రాజు,గుగులోత్ వీరు,బానోత్ సుమన్,బానోత్ నరేష్,చిలువేరు అన్వేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల జేఏసీ బంద్‌కు జనసేన పార్టీ పూర్తి మద్దతు

-కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:



జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు (అక్టోబర్ 18) జరగబోయే తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమానికి జనసేన పార్టీ తమ పూర్తి మద్దతు ప్రకటించింది. కూకట్పల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ, “బీసీ హక్కుల కోసం జరుగుతున్న ఈ బంద్ న్యాయమైనదేనని, దీనికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలుస్తుంది” అని తెలిపారు. కూకట్పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో రాష్ట్ర సభ్యులు, జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా ప్రేమకుమార్, జనసేన కార్యకర్తలు బీసీ సంఘాల పిలుపుకు విశేషంగా స్పందించాలని, బంద్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇప్ప రాకేష్, కె.వి. శివరాం, కొల్ల శంకర్, వేముల మహేష్, కలిగినీడీ ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని బీసీ సంఘాల జేఏసీ బంద్‌కు మద్దతు తెలిపారు.

# దాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలి

-బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 17.



వలిగొండ మండల కేంద్రంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనాయని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు ?500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి దోచుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగాసిపిఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి పాత బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం

సంగారెడ్డి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)
న్యూస్ ప్రతినిధి...




సంగారెడ్డి జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ఎదురుగా సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగినది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నా కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని తెలిపిన యెడల కేంద్ర ప్రభుత్వం మాతో కాదని తెలపడం విడ్డూరమని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి మనిషికి ఒక ఆలోచన ఉంటుంది కాబట్టి అందరూ అసమానవంతలే కానీ ఒకరికి ఒకరకంగా ఒకరికి ఒక విధంగా చేయడం ఆ సంబంధితమని ఆయన పేర్కొన్నారు. తప్పకుండా 18న జరిగే బీసీ బందుకు మా యొక్క మద్దతు ఉంటుందని ఆయన తెలపడం జరిగినది. ఈ విషయంలో మాణిక్యం మాట్లాడుతూ ప్రజా సమయాన్ని కూలి చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం మోడీ గారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండా పనులు చేస్తున్నారని మాణిక్యం తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా అన్నిటికీ ఒప్పుకొని సుప్రీంకోర్టు దాక పోయిన గాని బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన తెలపడం జరిగినది. ఇలా అడ్డుకుంటే ప్రభుత్వాలు బాగుపడే విధంగా ఉండని ప్రభుత్వాలు బాగుపడాలంటే మనం చేసినటువంటి సహాయ సహకారాలు రాష్ట్రానికి అందించినప్పుడే కేంద్ర ప్రభుత్వానికి విలువ ఉంటుందని లేదంటే కేంద్ర ప్రభుత్వానికి విలువ లేనట్లే అని ఆయన మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 18 వ తారీఖున బంధు విజయవంతం కార్యక్రమంలో అన్ని పార్టీలు పాల్గొంటారని ఆయన తెలపడం జరిగినది.

# డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణా కార్యక్రమం



లక్షెట్టిపేట, అక్టోబర్ 17, తెలంగాణ పత్రిక:

మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు కోర్స్ డైరెక్టర్ వామనుమూర్తి ఆధ్వర్యంలో లక్షెట్టిపేట,దండేపల్లి,జన్నారం మండలాల ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు ఒకరోజు డిజిటల్ లెర్నింగ్ అంశంపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ నుండి కోఆర్డినేటర్లు భగత్ కుమార్ , సత్యనారాయణ మూర్తి , విజయలక్ష్మి , మండల విద్యాధికారి శైలజ, డిజిటల్ లెర్నింగ్ సైబర్ సెక్యూరిటీ తదితర అంశాల గురించి ఉపాధ్యాయులు నేర్చుకోవడంతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి జీవితంలో డిజిటల్ లెర్నింగ్, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి కి ఉపయోగపడాలని సూచించారు .ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ వ్యవహరించిన షారిక్ , రాజన్న , ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ అంశాల గురించి క్షుణ్ణంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా విద్యార్థులు పుస్తక బోధనతో పాటు డిజిటల్ లెర్నింగ్ నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలన్నారు. వర్తమాన సమాజంలో డిజిటల్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యత, వినియోగం, సైబర్ మోసాల పట్ల అప్రమత్తతో ఉండడం వంటి అంశాలను రిసోర్స్ పర్సన్స్ ఉదహరించారు. ఈ కార్యక్రమం లో కో ఆర్డినేటర్ భరత్ కుమార్, మండల ఎం.ఆర్.సి సిబ్బంది సి.ఆర్.పి లు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 17వ వర్ధంతి వేడుకలు

-బహుజన శ్రామిక వర్గాల సమానత్వం కోసం పోరాటం చేసిన కామ్రేడ్ ఓంకార్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం
-ఎం సి పి ఐ (యు) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-




మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 17వ వర్ధంతి సందర్భంగా, గూడూరు మండల కేంద్రంలో ఎం సిపిఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు. అనంతరం ఎం సి పి ఐ (యు) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ... కామ్రేడ్ ఓంకార్ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం దొరలపై గురిపెట్టిన తుపాకి తూటా అని, పేదలకు పెద్దన్న శ్రామికుల శ్రమజీవి బహుజన బంధువు శ్రామిక వర్గాల ఆశాజ్యోతి, సమస్త ప్రజల సమానత్వం కోసం పోరాడిన మహా నాయకుడని, ఆయన నేటి తరానికి రేపటి తరానికి ఆదర్శప్రాయుడని, స్వార్థం ఎరగని యోధుడని కులమతా ప్రాంతీయ తత్వ దోపిడీ అసమానతలు లేని, నవ సమాజ నిర్మాణం కోసం ఉద్యమాలు చేసిన గొప్ప మార్క్సిస్ట్ మేధావి అని ఆయన సేవలను కొనియాడుతూ, వారి పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బందెల వీరస్వామి, ఈసం రామయ్య, కటకం బుచ్చి రామయ్య, గుండగాని సత్తయ్య, పిట్టల నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ కేంద్రంలోని చంద్రుగూడెం నివాసి బైరి చెన్నమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేసి, ఆర్థిక సహాయాన్ని అందజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటుగా జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మండల నాయకులు పొన్నం వెంకన్న, పానుగంటి వీరస్వామి, వడ్లకొండ వెంకన్న, శోభన్ బాబు, పత్యం వెంకన్న, బేతం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ విధుర శేఖర భారతి స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

-స్వామివారికి ఘన స్వాగతం పలికే అవకాశం రావడం మా అదృష్టం

-రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ మైలారం రాము



వేములవాడ, అక్టోబర్, 17, తెలంగాణ పత్రిక.

సాక్షాత్తు దైవ స్వరూపులు శృంగేరి జగద్గురువులు వేములవాడ కు విచ్చేస్తున్న సందర్భంగా పట్టణ భక్తులు, వివిధ పార్టీ నాయకులు, పుర ప్రముఖులు, కుల సంఘాల పెద్దలు, పత్రిక విలేఖరులు అన్ని రంగాల వారితో చర్చలు జరుపుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనలు తీసుకున్నారు. 19-10-2025 ఆదివారం రోజున సాక్షాత్తు ఆది శంకరాచార్యుల శిష్యులైన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుర శేఖర భారతి స్వామి వారు వేములవాడ పట్టణానికి విచ్చేస్తున్న శుభ ముహూర్తమున పట్టణ రజక సామాజిక వర్గం నుండి కూడా భారీ సంఖ్యలో జగద్గురువులు అయినా స్వామివారికి ఘన స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నామని రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము ఆధ్వర్యంలో రజక కులస్తులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేశారు.

## కృష్ణాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం... డాక్టరు యోషిత.

వాజేడు తెలంగాణ పత్రిక అక్టోబర్ 17.

వాజేడు మండల కేంద్రంలో నీ ఈరోజు డాక్టర్ యోషిత, మాతా శిశు సంచార వైద్యాధికారి ఆధ్వర్యంలో కృష్ణాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఇద్దరు జ్వర పీడితులను పరీక్షించి పరీక్షలు చేయంగా ఎటువంటి మలేరియా నిర్ధారణ కాలేదు ఈ శిబిరము నందు ఐదుగురు గర్భవతులకు పరీక్షించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది ప్రమాద భరిత లక్షణాలు ఏమైనా ఉన్నాయా లేదా పరిశీలించి BP ఎవరికైన ఉన్నదా లేదా కాళ్ల వాపులు ఉన్నాయా లేవా అని పరిశీలించడం జరిగినది .సుఖ ప్రసవం కోసం ప్రతిరోజు తేలికపాటి వ్యాయామం చేయాలని తెలియజేయడం జరిగినది.మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యం గా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్, అనూష, ఏఎన్ఎం సుమలత, ఆశ కార్య కార్తలు పాల్గొన్నారు.



## బౌద్ధులకు వ్యక్తిగత చట్టం (పర్సనల్ లా)పై అవగాహన అవసరం

-జాతీయ కార్యదర్శి మధు బావల్కర్ పిలుపు

వాంకిడి, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):-

బౌద్ధులకు వ్యక్తిగత చట్టం (పర్సనల్ లా) అమలుకు ప్రతి గ్రామం, పట్టణం నుండి ఉద్యమం అవసరమని భారతీయ బుద్ధిస్ట్ వ్యక్తిగత చట్టం (పర్సనల్ లా) జాతీయ కార్యదర్శి మధు బావల్కర్ అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని, ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ఈ అంశంపై బుద్ధిష్ట్ లకు సుప్రీం కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉందని,కోర్టు వెంటనే తీర్పు వెల్లడిస్తుందని తెలిపారు. దీనికోసం రాష్ట్రంలో చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తో పాటు కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ పట్టణాల్లో సమావేశాలు



నిర్వహించబోతున్నట్టు వివరించారు. ఈ నెల 25,26 తేదీల్లో నాగపూర్‌లోని కాంటి లో ఈ అంశం పై జాతీయ స్థాయి సమావేశం జరగనున్నదని, అందులో తెలంగాణ నుండి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. సమావేశంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్,



సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సమాజ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, తదితరులు బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



-పి. ప్రావిణ్య జిల్లా కలెక్టర్.

-తాడ్దాన్ పల్లి, సుల్తాన్పూర్ పాఠశాల ఆకస్మిక సందర్శన

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.

-తాడ్దాన్ పల్లి,లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలన.

సంగారెడ్డి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ను సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి చదువు, ప్రతిభా స్థాయిని తెలుసుకున్నారు. సబ్జెక్టుల్లో



వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రోజూ విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోషకాహార సమస్యల పరిష్కారం కోసం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సుల్తాన్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు . పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి .**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్



పల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు ఇసుక కొరత రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థాయిని బట్టి వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయనిఅధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు . ఈ సందర్భంగా అధికారులకు, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు ,అధికారులు ,ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు .

## పెబ్బేరులో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా సిపిఎం ఆందోళన

-సుభాష్ చౌరస్తా వద్ద సిపిఎం నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 17:

సిపిఎం పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ చౌక్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటున్న దానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పెబ్బేరు శాఖ కార్యదర్శి ఎండి పెద్ద కాజా అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఎం వనపర్తి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు పాల్గొని ప్రసంగిస్తూ బీసీ రిజర్వేషన్లపై బిజెపి నాటకం ఆడుతుందని కేంద్రంలో అడ్డుకుంటూ రాష్ట్రంలో బందుకు మద్దతు అంటూ 2 నాలికల ధోరణి ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఈ ద్వంద వైఖరి బిజెపి మానుకొని కేంద్రంలో బిల్లును ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై బీసీ జేఏసీ పోరాడితేనే 18న రాష్ట్ర బంద్’కు సిపిఎం మద్దతిస్తుందని లేదంటే స్వతంత్రంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అఖిలపక్షం నిర్వహించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని అన్నారు. బిజెపి ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్స్ బిల్లులు, ఆర్డినెన్స్ లు అడ్డుకుంటూ ఇంకోవైపు




రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బందుకు బిజెపి మద్దతు ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బందులో పాల్గొంటామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా ఈ రోజు ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు కోసం కులగరణ చేసింది. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తో ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. అయినా ఆరు నెలలైనా ఆమోదించలేదు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ 9ని విడుదల చేసింది జీవో నెంబర్ 9కి వ్యతిరేకంగా హైకోర్టుకు కొందరు వెళితే జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించింది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటీషన్ను సుప్రీంకోర్టు తీరస్కరించింది. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది. బీసీ రిజర్వేషన్స్ అమలు పూర్తి బాధ్యత బీసీ రిజర్వేషన్స్ పై రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చేర్చితే ఏ సమస్య ఉండదు. బీసీలు అర్థం చేసుకోవాలి బిజెపి ఏ లా అడ్డుకుంటుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు అంటూనే అమలు చేయాల్సిన బాధ్యత అమలు చేయకుండా మేము మద్దతు అని బిజెపి అనడం సిగ్గుచేటు. రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు.ఈ ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారు. అక్టోబర్ 18న జరిగే బీసీ జేఏసీ తెలంగాణ బందుకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. బిజెపి మద్దతు ఇచ్చింది. ఎవరికి వ్యతిరేకంగా ఎవరు పోరాడుతున్నారు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు.

## మాటూర్ గ్రామంలో ఈ కే వై సీ సర్వేను పర్యవేక్షించిన యం పీ డి ఓ సార్

సంగారెడ్డి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లారాయికోడ్ మండల గ్రామం మాటూర్ మండల రాయికోడ్ జిల్లా సంగారెడ్డి మాటూర్ గ్రామంలో ఈ రోజు ఎన్ ఆర్ ఈ జి ఎస్ వర్కర్స్ కు సంబంధించిన ఈ కే వై సీ సర్వేను పర్యవేక్షించిన యం పీ డి ఓ మహమ్మద్ మసూద్ షరీఫ్ సార్ ఈ కేవైసీ గురించి తెలిపారు అందరూ చేసుకోవాలే జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి తప్పనిసరి నీకే వచ్చి చేసుకోవాలి మరియు ఎ పి ఓ రమేశ్ సార్ మరియు పంచాయతీ కార్యదర్శి జావేద్ పాషా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ సీనియర్ మెట్ బేగారి తిపన్న మరియు ఈ జి స్ వర్కర్స్ బేగారి ప్రవీణ్ శివకుమార్ చంద్రయ్య పాల్గొనటం జరిగింది.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్

శనివారం,
అక్టోబర్ 18 2025
కరీంనగర్



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పటాన్చెరు బిఆర్ఎస్ నాయకులు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని జమా మస్జిద్ ప్రాంగణంలో మైనార్టీ సోదరులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సలీం, డివిజన్ సెక్రటరీ షరీఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి



సునీతను అధిక మెజారిటీతో గెలిపించి, రాష్ట్ర అభివృద్ధి పథంలో కొనసాగించాలని ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నాయకత్వంలో ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, ఆ అభివృద్ధిని కొనసాగించే నిబద్ధతతో మాగంటి సునీత ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గూడ్ల సాగర్, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రా రెడ్డి, ఓం ప్రకాష్, సందీప్, సంపత్ గౌడ్, వెంకట్ రెడ్డి, అజ్జు, చిన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలపై జీఎస్హెచ్ఎస్లో రెండు రోజుల కార్యశాల

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

భారతీయ సామాజిక శాస్త్ర సంఘం (ఐఎస్ఎస్) సహకారంతో, గీతం విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ స్కూల్ (జీఎస్హెచ్ఎస్) సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో 'గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలు: విమర్శనాత్మక దృక్పథాలు, ఉద్భవిస్తున్న ధోరణులు' అనే అంశంపై రెండు రోజుల యువ స్కాలర్ల కార్యశాల అక్టోబర్ 16%-%17 తేదీలలో నిర్వహించారు. కార్యశాలను ఐఎస్ఎస్ అధ్యక్షురాలు, జేఎన్యూ మాజీ ప్రొఫెసర్ మైత్రేయీ చౌదరి ఆన్లైన్లో ప్రారంభించారు. సోషియాలజీ విభాగ అభివృద్ధి, యువ స్కాలర్ల ప్రోత్సాహంలో ఐఎస్ఎస్ పాత్రపై ఆమె దృష్టి సారించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డి. నరసింహారెడ్డి భారతదేశంలోని గ్రామీణ, వ్యవసాయ పరివర్తనలపై లోతైన అవగాహనతో ప్రారంభ ప్రసంగం చేశారు. ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాద్, జేఎన్యూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయం, బ్రెజిల్లోని యూఎస్పీబీసీ వంటి




ప్రముఖ సంస్థల నుంచి 15 మంది పరిశోధకులు ఆరు నేపథ్య రంగాలలో తమ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బెంగళూరులోని ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్ సంస్థకు చెందిన డాక్టర్ అరిందం దాస్ 'ప్రాజెక్ట్ ఆన్ అగ్రేరియన్ రిలేషన్స్ ఇన్ ఇండియా (పీఏఆర్)' పై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. 'గ్రామీణ, వ్యవసాయ మార్పును అర్థం చేసుకోవడం', 'సంక్షోభం, ప్రతిఘటనను విశ్లేషించడం' అనే రెండు ప్యానెల్ చర్చల్లో జేఎన్యూ ప్రొఫెసర్ సురీందర్ జోధ్కా, ఐఐఎం కోల్కతా ప్రొఫెసర్ మనీష్ ఠాకూర్, పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.బి. మొహంతి,



టీఐఎస్ఎస్ ముంబై ప్రొఫెసర్ ఆర్. రామకుమార్, హైదరాబాదు యూనివర్సిటీ ప్రొఫెసర్ పురేంద్ర ప్రసాద్, స్వతంత్ర పరిశోధకురాలు డాక్టర్ ఎస్. సీతాలక్ష్మి పాల్గొన్నారు. సోషియాలజీ విభాగ సమన్వయకర్త డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ గ్రామీణ, వ్యవసాయ అధ్యయనాలపై విభిన్న దృక్కోణాల అనుసంధానం అవసరమని అన్నారు. విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ సహ-సమన్వయంలో సాగిన ఈ కార్యశాల యువ పరిశోధకుల ఆలోచనల మార్పిడి, సహకారం, విమర్శనాత్మక చర్చలకు శక్తివంతమైన వేదికగా నిలిచింది.

# ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు

-ఎమ్మెల్యే రామారావు పటేల్
- మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- తులం బంగారం హామీ గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తా - ఎమ్మెల్యే

లోకేశ్వరం అక్టోబర్ 17 ( తెలంగాణ పత్రిక):

కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఆడపడుచులకు ఎంతో అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రభుత్వం నుంచి మంజూరైన 63 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా తన వంతుగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం కూడా ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగిందని కానీ ఇప్పుడేమో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారనే సాకు చూపుతో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ సర్కార్ తప్పించుకుంటుందని విమర్శించారు. తులం బంగారం విషయమై తప్పకుండా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు. మండలంలో సుమారు 2000 ఎకరాల్లో సోయా, 1500 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని పంట



చేతికొచ్చినా ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఈ విషయమై ఇటీవలే జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి విన్నవించడం జరిగిందని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గడ్డెన్న వాగు ప్రాజెక్టు నుంచి ఇప్పటివరకు కామోల్,పుస్పూరు వరకే నీటి సరఫరా జరుగుతుందని కెనాల్ మరమ్మతులు చేయకపోవడంతో రాజురా వరకు నీటి సరఫరా నిలిచిపోయిందని దీంతో కెనాల్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 35 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి రాజురా వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే గడ్డెన్న వాగు ప్రాజెక్టు కెనాల్ సీసీ లైనింగ్ పనుల నిమిత్తం 37 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని అది



కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నందున అట్టి నిధులు మంజూరైతే రైతాంగానికి సాగునీరు అంది లోకేశ్వరం మండలం సస్యశ్యామలంగా మారుతుందని తెలియజేసారు. అదేవిధంగా పంచగుడి గ్రామంలో గుత్తేదారు నిర్లక్ష్యంతో అర కిలోమీటరు మేర రోడ్డు నిర్మాణం ఆగిపోవడం జరిగిందని త్వరలోనే సదరు గుత్తేదారును మార్చి రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైంసా ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, స్థానిక తహశీల్దార్ భోజన్న, ఎంపీడీవో సోలేమాన్ రాజ్, డిప్యూటీ తహసిల్దార్ రవీంద్ర నాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రమేష్, మండల అధ్యక్షుడు బొడికే సాయన్న,అసెంబ్లీ కో కన్వీనర్ సుమన్ కుమార్, నాయకులు చిన్నారావు,మెండె శ్రీధర్, జై సాగర్ రావు, తేలు విలాస్, గన్ను వెంకట్ రెడ్డి, శంకర్ గౌడ్ మరియు రెవిన్యూ సిబ్బంది,మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో మేటి శిఖరం నేలకొరిగింది

-బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

బుధవారం మరణించిన బీజేపీ మేడ్చల్ సీనియర్ నేత డి.వి.కిషన్ రావు అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించిన సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన కిషన్ రావు తో అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వారి ఔన్నత్యాన్ని కొనియాడారు చక్కని చెదరని చిరునవ్వుతో కల్మషం లేని మాట తీరుతో అందరినీ పలకరించే ఆయన మా అందరి గుండెల్లో నిత్య చిరంజీవి కిషన్ జీ లాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా తారసపడతారు నమ్మిన సిద్ధాంతం కొరకు చివరాఖరి వరకు పనిచేసిన ఒక మహోన్నత వ్యక్తిగా సమాజమే దేవాలయం అని సమాజంతో తన జీవనాన్ని కొనసాగించిన మంచి మనిషి సేవా తత్పరతో మేడ్చల్ నియోజకవర్గ కేంద్రంలో బస్సు



డిపో,పలు ప్రభుత్వ భవనాలు మరియు పాఠాలలకు 500 వందల కోట్ల విలువ చేసే పదుల ఎకరాల భూమిని విరాళంగా అందించి ఈ చరిత్రలో మకుటం లేని మహా రాజ పోషకులుగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారు అటువంటి మేలిమి నడవడిక కలిగిన మంచి మనిషి ఈ 65 సంవత్సరాల కాలంలో ఆయనతో కలిసి నడిచిన వారి అదృష్టంగా బావించేత గొప్ప వ్యక్తి ఇంతటి గొప్ప వ్యక్తి గూర్చి భవిష్యత్ తరాలకు తెలిసేలా మేడ్చల్ లో వారి పేరును ఏదైనా ప్రభుత్వ భవనానికి నామకరణం



చేయాలి.

# మందలపు సాయిబాబుచౌదరి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



కూకట్పల్లి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)

కూకట్పల్లిలోని సర్దార్ పటేల్ నగర్ లో మందలపు సాయిబాబుచౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేజిఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్ విచ్చేసి మెడికల్ క్యాంప్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని, ఎంతోమందికి చేదోడు వాదోడుగా అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజాసేవలో నిమగ్నమయ్యారన్నారు. కరోనాలో ఎంతో మందికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనునిత్యం సేవలను అందించారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని, ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందుతాయని చెప్పారు. హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన సాయిబాబు చౌదరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భానుప్రసాద్, రాఘవేంద్రరావు, ఎస్ ఆర్ మోటార్స్ శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, వసంత సునీల్, అన్నే బాబ్జి, చావా శ్రీనివాస్, కాజా నవీన్, నైన్ యాడ్స్ లక్ష్మణ్, గంగాధర్, రేఖా రాజు, బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ అరవింద్, ప్రవల్లిక, రేణుక డాక్టర్ బిందు, డాక్టర్ కృష్ణప్రసాద్, 25 మంది స్టాఫ్ పాల్గొనగా సుమారు 300 మంది స్త్రీ పురుషులు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన పరికరములు అందజేత

-రైతులు ధాన్యాన్ని కోనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని మద్దతు ధర పొందాలి

-మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,17)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటి బోయినిపల్లి మండల పరిధిలోని మార్కెటింగ్ సీజన్ వానాకాలం 2025-26 సంవత్సరంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన యం.ఎస్.పి పరికరములు అనగా టార్పాలిన్స్, మాయిశ్చర్ మీటర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు,అలాగే ప్యాడి క్లీనర్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, రైతుల ఉపయోగార్థము ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఐ.కే.పి అలాగే పి.ఏ.సి.ఎస్ వారికి యం.ఎస్.పి పరికరములు జారీ చేయడం జరిగింది. కావున రైతులందరు మీ యొక్క ధాన్యాన్ని కోనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని మద్దతు ధర పొందగలరు. ఇట్టి కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన యం.ఎస్.పి పరికరములను రైతులు సద్వినియోగపరుచుకోగలరని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ రైతులకు తెలియజేయడం జరిగింది.

# బీసీల 42% రిజర్వేషన్ కోసం ఈ నెల 18న తలపెట్టిన బంద్‌కు బిఎస్పి సంపూర్ణ మద్దతు

-బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచల నియోజకవర్గ అధ్యక్షుడు జనగం కేశవ

వాజేడు తెలంగాణ పత్రిక అక్టోబర్ 17.



సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం బీసీ సంఘాలు చేపట్టిన ఈ చారిత్రక పోరాటానికి బిఎస్పి పూర్తిగా అండగా నిలుస్తుంది.బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు జనగం కేశవరావు..అక్టోబర్ 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేసి, బీసీల హక్కుల కోసం మన గొంతుకను బలంగా వినిపిద్దాం.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, అణగారిన వర్గాలందరూ ఏకతాటిపైకి వచ్చి, ఈ బంద్‌లో క్రియాశీలకంగా పాల్గొని, మన ఉమ్మడి శక్తిని దేశానికి చాటాలి. బి ఎస్పి కార్యకర్తలు, విద్యార్థి యువజన సంఘాలు, బీసీ సోదర సోదరీమణులు... రాష్ట్రంలో ఉన్న ప్రతి బహుజన పౌరుడు ఈ బంద్‌లో భాగస్వామి కావాలి. మన ఉనికిని, మన హక్కులను నిరూపించుకోవాలి. మనం పోరాడకపోతే, మన హక్కులు కేవలం కాగితాలకే పరిమితం అవుతాయి. పోరాట దినం: అక్టోబర్ 18, 2025 సాధించేవరకు పోరాటం ఆగదు అని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు జనగం కేశవరావు పత్రిక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో కేటీఆర్ చేతులమీదుగా హ్యూవెల్ కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభం




పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ (Huwel) సంస్థ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాంత బయోటెక్ ఎండీ వరప్రసాద్ రెడ్డి, హ్యూవెల్ సంస్థ ఎండీ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "మన దేశంలో 70 నుంచి 80 శాతం మెడికల్ పరికరాలు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం మెడికల్ డివైసెస్ పార్క్‌ను స్థాపించింది" అని తెలిపారు. దేశంలోనే తయారీ పెరిగితే ధరలు తగ్గి సామాన్య ప్రజలకు పరికరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సుల్తాన్‌పూర్ ప్రాంతం ఒకప్పుడు స్టోన్ క్రషర్లు, మెటల్ యూనిట్లు మాత్రమే ఉన్న ప్రదేశమని గుర్తుచేసిన కేటీఆర్, "ఇప్పుడు వేలాది మందికి ఉపాధి కలుగుతోంది, అనేక పరిశ్రమలు స్థాపించబడ్డాయి ఇది తెలంగాణ పరిశ్రమల పురోగతికి నిదర్శనం" అన్నారు. హ్యూవెల్ ల్యాబ్‌లో జరుగుతున్న పరిశోధనలు, కొత్త ఉత్పత్తుల ప్రవేశం రాష్ట్రానికి గర్వకారణమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

## నేడు జిల్లా అధ్యక్షుడి నియామకం ఉప్పల్ శిల్పారామం వెనకాల శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో లో సమావేశం

-కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులారా అందరూ సమావేశంలో పాల్గొనాలి

-ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీల నియామకం ప్రక్రియ చేపట్టింది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షుల నియామకాలు జరుగుతున్నాయి. మన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం మన ఉప్పల్ నియోజకవర్గంలోని పార్టీ నాయకుల అభిప్రాయాలను సైతం స్వీకరించడం జరుగుతుంది ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ గా డా. అంజలి నింబాల్కర్ రానున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీరస్తు కన్వెన్షన్ శిల్పా శిల్పారామం దగ్గర ఉప్పల్ పదాలలో ఈ కార్యక్రమం జరగనున్నదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తెలియజేశారు.

## ఆశ్రమ గురుకుల పాఠశాల వర్కర్స్, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ....

-తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి పట్టణ ఆశ్రమ గురుకుల గిరిజన పాఠశాలలో విద్యార్థులు భోజన వర్కర్లు సమ్మెలో ఉండడంతో వారి భోజన సదుపాయం చూసే నాధుడే లేక గత రెండు రోజులుగా భోజనం చేయకుండా వారి సమస్యను పరిష్కరించాలని,విద్యార్థులు ధర్నా చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులకు విద్యార్థుల గోడును వినే సమయం లేదా సమస్యను తీర్చే సోయి ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాశ్, పట్టణ అధ్యక్షులు మధు , మాజీ జెడ్పిటిసి నరసింహ,జ్యోతయ్య,సుశీల ధారముని గణేష్,నరేష్ గౌడ్,వంశీ,రమేష్ గౌడ్, గుమ్మకొండ రాజు, వట్టేపు కిషోర్, శేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, మేకల శ్రీనివాసులు, వహీద్, ఖాదర్, నూనె శ్రీను తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు విశ్లేషణాత్మకంగా చదివితేనే ఉన్నత శిఖరాలు చేరవచ్చు







-పి. ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

-జేఎన్టీయూసివిల్ సర్వీసుల లక్ష్యంతో కృషి చేయాలని విద్యార్థులకు సూచనలు

సంగారెడ్డి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)

విద్యార్థులు విశ్లేషణాత్మకంగా, ఆలోచనాత్మకంగా చదువుకుంటేనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం సుల్తాన్పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సివిల్ సర్వీస్ అనేది కేవలం పరీక్ష మాత్రమే కాదు, అది దేశ సేవకు దారి తీసే అవకాశమూ. అందుకే విద్యార్థులు ఈ పరీక్షలకు సన్నద్ధం కావడంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి అంశాలను అలవాటు చేసుకోవాలి అని సూచించారు.విద్యార్థులకు యూపీఎస్సీ, సివిల్ సర్వీసుల పరీక్షా విధానం, పేపర్ నమూనా, సబ్జెక్టుల ఎంపిక, సమాధానాల రాయడం వంటి అంశాలపై విపులంగా వివరించారు. సాధారణ అవగాహనతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన పెంపు అవసరమని చెప్పారు. విశ్లేషణాత్మక ఆలోచనతో చదివే విద్యార్థి ఎప్పుడూ ప్రశ్నించేవాడిగా, కొత్త దారులు అన్వేషించేవాడిగా ఉండాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పరీక్షల కోసం కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా, విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. లక్ష్య నిర్దేశం ఉన్నవారికి కష్టపడి చదవడమే విజయానికి మూలాధారం. మీరు ఏ రంగంలో ఉన్నా, సరైన ప్రణాళికతో, నిరంతర కృషితో ముందుకు సాగితే సివిల్ సర్వీసులు వంటి అత్యున్నత ఉద్యోగాలను సాధించడం సాధ్యమే అని అన్నారు . ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సహజంగా ఉండే విశ్లేషణాత్మకతను మరింత మెరుగుపరచుకుంటే, వారు యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో కూడా రాణించగలరని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు తమ మేధస్సును సృజనాత్మక దిశలో వినియోగించుకుంటే అనేక అవకాశాలు ఎదురవుతాయని వివరించారు. తన ప్రసంగంలో ఆమె గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న తేడాలు విద్యార్థుల లక్ష్యసాధనకు అడ్డంకిగా భావించవద్దని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ కాలంలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు ఉన్నాయి. పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేస్తే గ్రామీణ విద్యార్థులు కూడా ఉన్నతస్థాయికి చేరవచ్చు అని ఆమె ప్రోత్సహించారు.కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసులు, యూపీఎస్సీ, గ్రూప్ పరీక్షల గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సవివరంగా సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు , జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంధు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిట

-వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో రేపు అనగా 18 వ తారీకు శనివారం రోజున జరగబోయే అటువంటి బీసీలకు 42 % రిజర్వేషన్లు సాధించుట కొరకు ప్రకటించడం జరిగింది ఆ బందు కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ

వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) అక్టోబర్17



వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ రేపు 18వ తారీకు శనివారం జరగబోయే తెలంగాణ రాష్ట్ర బందు కి పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ బందుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రిజర్వేషన్లలో బీసీ ఏ కులాల జాబితాలో మూడవ కులం, బీసీ ఏ రిజర్వేషన్ కేటగిరీలో సీరియల్ నెంబర్ 3 లో వాడ బలిజ కులస్తులుగా అత్యధిక జనాభా కలిగి ఉన్న మనం 42% రిజర్వేషన్ లలో ఏ,బీ, సి డీ వర్గీకరణను స్థానిక సంస్థల్లో మరియూ చట్ట సభల్లో అమలు చేయించుకోవడానికి ప్రస్తుతం జరుగుతున్న రిజర్వేషన్ లు ఉద్యమంలో పోరాడవలసి ఉంటుంది....మనకు రావాల్సిన వాటా మనకు వచ్చేంతవరకు పోరాటాలు ఉద్యమాలు రాస్తారోకలు నిర్వహించి ఖచ్చితంగా సాధించుకోవలసిందే కావున ఎక్కడికక్కడ శాంతియుతంగా ప్రతి మండల కేంద్రంలో మన ప్రాంతాల్లో ఉన్న విద్యాలయాలు, ఆఫీసులు, వాణిజ్య వ్యాపార సంస్థలు, ఆర్టీసీ బస్సులు లారీలు ఇతర వాహనాలు ఏవి రోడ్లపై తిరగకుండా సంపూర్ణ మద్దతుకు సహకరించాలని కోరుతూ బంద్ ప్రశాంతం వాతావరణంలో బందును విజయవంతం చేసేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి బీసీ కులాలను కలుపుకొని కాపు మరియు మున్నూరు కాపు సోదరులు బెస్త సోదరులు యాదవ సోదరులు కుమ్మరి సోదరులు రజక సోదరులు నాయి బ్రాహ్మణ సోదరులు కంసాలి సోదరులు పెరిక సోదరులు కమ్మరి వడ్డెర సోదరులు గౌడ సోదరులు పద్మశాలి సోదరులు మైనారిటీ మరియు మిగతా బీసీ కులాలను కలుపుకుని తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్ పిలుపునిచ్చారు...

## శృంగేరి పీఠాధిపతి వేములవాడ పర్యటనను విజయవంతం చేయండి

-భక్తులకు పట్టణ ప్రజలకు ప్రముఖులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు

వేములవాడ, అక్టోబర్,17, తెలంగాణ పత్రిక.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస మాట్లాడుతూ.ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలి. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా లోక కళ్యాణార్థం అన్ని వర్గాలను, అన్ని పక్షాలను కలుపుకొని వెళ్ళాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం.శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర శర్మ జగద్గురు పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నా భూతో నా భవిష్యత్తు అనేలా స్వాగతం పలకాలి.రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా స్వాగత ఏర్పాట్లు ఉండాలి.ఆకాశమే హద్దుగా ఎవరికి నచ్చిన రీతిలో ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాట్లు చేయాలి.వేములవాడ పట్టణంతోపాటు పరిసర మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి. 19, 20వ తేదీల్లో జగద్గురు రాక కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశాం.వేములవాడ పట్టణంలోని కుల సంఘాల నాయకులను, రాజకీయ పార్టీలు, ఆధ్యాత్మిక వేత్తలు, మహిళ సంఘాలతో చర్చించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి కృషితో 150కోట్లతో ఆలయ నిర్మాణం చేపడుతున్నాం.100ఏళ్లకు సరిపడేలా ఏర్పాట్లు చేసేందుకు ఆలయ నిర్మాణం ఉంటుంది. బ్రాహ్మణోత్సమూల కోరిక మేరకు శంకర మఠంలో స్వామివారి అభిషేక కార్యక్రమం ఉంటుంది. ఈ క్రమంలో శృంగేరి వేములవాడ రాక, వారి సూచనలు ఎంతో విలువైనవి....పీఠాధిపతికి స్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తరలి రావాలి..19వ తేదీన సాయంత్రం 6గంటల లోపు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్దకు అందరూ చేరుకొని నా భూతో నా భవిష్యత్తు అనే రీతిలో స్వామివారికి స్వాగతం పలకాలి.

## కోడెలను సంరక్షించి.. వ్యవసాయానికి వినియోగించాలి

-పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-అర్హతలు ఉన్న వారికే 102 జతల జీవాల పంపిణీ

-కలెక్టర్ ఎం. హరిత

వేములవాడ, అక్టోబర్,17, తెలంగాణ పత్రిక.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి అందించే కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల లో రైతులకు శుక్రవారం కోడెలను ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విప్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేని విధంగా స్వామి వారికి కోడెలను కట్టే సంస్కృతి వేములవాడ రాజ రాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి అనుమతి ఇచ్చిందని, అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే భక్తులు పాలు మరిచిన తర్వాత జీవాలను అందజేయాలని విప్ కోరారు. కోడెల పంపిణీని పరిశీలించిన కలెక్టర్.కలెక్టర్ ఎం హరిత మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు వాటిని వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి కోడెలను పంపిణీ చేశారు. మొత్తం 102 జతల కోడెలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బీసీ జేఏసి ఆధ్వర్యంలో,అఖిలపక్షం మద్దతుతో రేపు వేములవాడ బంధుకు పిలుపు

**వేములవాడ, అక్టోబర్, 17, తెలంగాణ పత్రిక:**

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర్య ఫలాలు సక్రమంగా అందడం లేదని ,అమలు కావడం లేదని,బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా , విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందడం లేదని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీలు పోరాటాలు చేస్తుండగా,ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టగా,రాష్ట్ర జనాభాలో బీసీలు 57.6 శాతం ఉన్నట్లుగా తేలడంతో, బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, అసెంబ్లీలో అఖిలపక్షం ఏకగ్రీవంగా రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్ గారి ఆమోదంతో,పార్లమెంట్లో ఆమోదం పొందుటకు,షెడ్యూల్ 9 లో చేర్చుటకు గాను పంపిన రెండు బిల్లులు పెండింగ్లో ఉండడం చాల బాధాకరమని,పంచాయతీ రాజ్ చట్టం,పురపాలక చట్టాన్ని సవరిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,మరల అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదకై పంపిన ఆర్డినెన్స్ లు పెండింగ్లో ఉండడంతో,సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్లు



మించరాదన్న షరతులను,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 ద్వార సవరించి రిజర్వేషన్లను 42 శాతం కల్పిస్తూ,ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని,ఈ రోజు మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన బీసీ జేఏసీ మరియు అఖిలపక్షం నేతల సమావేశంలో బీసీ నేతలు పొలాస నరేందర్,బొజ్జ కనుకయ్యా,రాపెల్లి శ్రీధర్, ఇప్పపూల అజయ్, సిహెచ్.రామస్వామి గౌడ్,బత్తుల మహేందర్,చాకినాల అమర్ తదితరుల ప్రసంగాల్లో అన్నారు. ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పైన,ఎన్నికల నోటిఫికేషన్ పైన ,బీసీ వ్యతిరేకులు పగతో,కుట్రలు పన్ని హైకోర్టులో,సుప్రీం కోర్టులో కేసులు వేయగా,కోర్టులు విచారణ జరిపి జీవో 9 పైన,నోటిఫికేషన్ పైన "స్టే" విధిస్తూ తీర్పు నివ్వడాన్ని నిరసిస్తూ,రాష్ట్ర బీసీ జేఏసి పిలుపు మేరకు అఖిలపక్షం మద్దతుతో రేపు వేములవాడ బందుకు పిలుపు నివ్వడం జరిగిందని,ఇట్టి బందులో బీసీ, జేఏసీ,అఖిలపక్షం నేతలు,అన్ని వర్గాల వారు పాల్గొని రేపటి వేములవాడ బంధు విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.రేపటి బంధుంకు వ్యాపార వర్గాలు,విద్యాసంస్థలు,హెూటళ్ళు,సినిమా థియేటర్లు,చిరు వ్యాపారులు బంధు పాటించి ,సహకరించి,బంధును విజయవంతం చేయాలని బీసీ నేతలు,అఖిలపక్షం నేతలు వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీసీ, జేఏసీ,అఖిలపక్షం నేతలు పొలాస నరేందర్,బొజ్జ కనుకయ్య, ఇప్పపూ ల అజయ్,బత్తుల మహేందర్ యాదవ్,రాపెల్లి శ్రీధర్,కొండ కనుకయ్య,రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్,నరాల శేఖర్,నీలం శేఖర్, సిహెచ్.రామస్వామి గౌడ్,వాసం మల్లేష్ యాదవ్, ఇళ్ళందుల వెంకటేష్,నామాల పోశెట్టి,ఉయ్యాల భూమయ్య గౌడ్, పొనిశెట్టి శంకర్, చకినాల అంజయ్య, తూము రాజు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు పై సీపీఐ(ఎం) డిమాండ్

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 17:**

వెనుకబడిన తరగతులకు జనాభా దామాషా ప్రకారం దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఏన్కూరు మండల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీసీల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆందోళనకారులు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఏన్కూరు మండల సీపీఐ(ఎం) కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని తీవ్రంగా ఖండించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



చేసిన జీవో నెంబర్ 9ని కేంద్రం ఆమోదించాలని, తద్వారా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి రావలసిన నిధులను రప్పించి అభివృద్ధి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీల హక్కులను అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని, దశలవారీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. బీసీల ఆకాంక్షలు నెరవేరే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. నేడు జరగనున్న బంద్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దొంతబోయిన నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ నిరసనలో సీపీఐ(ఎం) నాయకులు గుడ్ల వెంకటేశ్వరరావు, భూక్య లక్ష్మ, ఇటికాల లెనిన్, ఇల్లూరి రామచంద్రరావు, ఎస్ కే నాగుల్ మీరా, ఏర్పుల రాములు, మదూరి రవీంద్ర చారి, ఉరిమెళ్ళ మధుసూదనా చారి, బత్తుల నరసింహారావు తో పాటు పలువురు బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం

**-అక్రమ కట్టడాన్ని తొలగించాలని కలెక్టరుకు ఫిర్యాదు**

**పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)**

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురయ్యింది. ఏకంగా పట్టణంలోని నడి రోడ్డును ఆనుకొని అక్రమ దర్గా నిర్మాణం జరుగుతోంది. రోడ్డును ఆక్రమించుకొని మరీ నిర్మాణం జరుగుతున్నా అధికారులకు కనిపించడం లేదా అనే ప్రశ్న తలెత్తుతోంది.అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని జిల్లా కలెక్టరుకు సైతం ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు పెద్దపల్లి నుండి చందపల్లికి వెళ్లే రోడ్డులో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దర్గా నిర్మాణం చేపడుతున్నారని



రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ జిల్లా కలెక్టరుకు,ఆర్డివో,మున్సిపల్ కమీషనరుకు శనివారం ఫిర్యాదు చేశారు. నిర్మాణాన్ని తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ,పేద,మధ్యతరగతి వారు అనుమతి లేకుండా కట్టుకునే చిన్న చిన్న నిర్మాణాలకే పారలు, తట్టలు, పనిముట్లు ఎత్తుకెల్లే మున్సిపల్ సిబ్బందికి, పట్టణ నడిబొడ్డున అక్రమ దర్గా నిర్మాణం కనిపించడం లేదా..? అని నిలదీశారు.ఇదిలా ఉండగా పలు హిందూ సంఘాలు సైతం అక్రమ



Rashtriya Hindu Parishad

దర్గా నిర్మాణం విషయమై మున్సిపల్ కమీషనరుకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించని పక్షంలో హిందూ సంఘాల ఆద్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

# ఏజెన్సీలో వడ్డీల కుభేరుడు

**-రైతులను పంటల పేరుతో దివాలా తీపిస్తున్న వైనం**

**-వడ్డీలు తీరక పంట రాబడి లేక వెట్టిచాకిరితో జీవనం?**

**-ఆంధ్ర నుంచి నకిలీ మందులతో భారీగా వ్యాపారం!**

**-ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తున్న బడా బాబు!**

**అశ్వారావుపేట అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక**

ఏజెన్సీలో ఆయన ఒక కుబేరుడే! వారి వద్ద నుండి అమాయక గిరిజన అడవి బిడ్డలు వ్యవసాయం కొరకు వడ్డీ నిమిత్తం సొమ్ములు తెచ్చుకొని సీజన్లో పంట పండించుకొని తిరిగి ధాన్యాన్ని వారికి కొలవటం గత కొన్నేళ్లుగా సాంప్రదాయంగా వస్తున్న ఆనవాయితీగా మారింది. వ్యవసాయ ప్రారంభం దిశలో తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని నమ్మబలికి వాటితో పాటు ఆంధ్ర నుంచి నాసురకం మందులను దిగుమతి చేసుకొని రైతులకు అంటగట్టి పంట పండిన పిమ్మట భారీ స్థాయిలో వడ్డీలను మోపి వెంకటేశ్వర స్వామి వసూళ్ళ మాదిరిగా నిరుపేద గిరిజన నుండి వసూళ్లు చేయటం గత నాలుగు తరాల నుండి ఇచ్చుపుచ్చుకోవటం సర్వసాధారణమైంది అమాయక గిరిజనుల జీవితకాలం మొత్తం తీసుకున్న రుణానికి రొక్కం జమ కాదన్నది నిజం జరమెరిగిన సత్యం. వివరాలకు అశ్వారావుపేట మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన బచ్చువారిగూడెం, అనంతరం, కాండ్లగూడెం, ఆసుపాక, పండు వారి గూడెం, రామన్నగూడెం, సత్తుపల్లి, అనంతారం, సున్నం బట్టి, తిరుమల కుంట, మావుళ్ళవారిగూడెం. వంటి గ్రామ గ్రామాలలో అధిక మొత్తంలో ఆ కుబేరుడు



100 కోట్ల వ్యాపారం సాగించడమే కాకుండా నిత్యం వడ్డీల వ్యాపారాలు కొనసాగించినప్పటికీ ఏ ఒక్క అధికారి సైతం వారిని పట్టించుకునే పరిస్థితి కనుమరుగవుతుంది. ఇంతే కాకుండా గిరిజనుల అవసరాలను ఆసరాగా చేసుకుని అటు ఆంధ్ర రాష్ట్రం నుండి వ్యవసాయానికి సంబంధించిన ఎరువులను క్రిమి సమహార రసాయనాల పదార్థాలు వంటివి వివిధ రకాల కంపెనీ కానీ మందులను దిగుమతులు చేసుకొని నిరుపేద గిరిజన బిడ్డలకు అంటగట్టి వారి వద్ద నుంచి అధిక మొత్తంలో వడ్డీ వ్యాపారాలు కొనసాగిస్తుంటారు. ఇటువంటి సందర్భంలో అమాయక గిరిజన రైతులు ఎంత రుణం తీసుకుంటారో వారి జమాబంది ఎంత రాస్తారో ఎవరికీ తెలియని రహస్యం ! ఏజెన్సీ తలలో ఏ ఒక్కరిని అడిగినా! కుబేరుడు మాటే! ఇంత లావాదేవులు జరుగుతున్నప్పటికీ ఆదాయపు పన్ను శాఖ కానీ ఇతర శాఖలు కానీ వారిపై ఎప్పుడూ మెరుపు దాడులు చేసిన




సందర్భాలు లేవని దీనికి ప్రధాన కారణం నియోజకవర్గంలోని ఏ పార్టీ అధికారంలో ఉంటుందో వారి ఆశీస్సులు ఆ కుబేరుడుకు ఉండేందుకు ముందుగానే ఓ ప్రణాళిక బద్ధంగా సకల సౌకర్యాలు చేయటంలో వారు దిట్టని గ్రామాల్లో ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తుంటారు. అంతేకాకుండా కుబేరులు సైన్యం నిత్యం పదుల సంఖ్యలో పహారా కాస్తూ వారి శ్రేయోభిలాషులకు అన్ని సౌకర్యాలను ఏజెన్సీలో కొందరు సమకూరుస్తున్నారంటే వారి వ్యాపారం కుబేరుడు కంటే తక్కువ ఏం కాదని తేటతెల్లమవుతుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో పిసా చట్టం 1/70 యాక్ట్ వంటి చట్టాలు వారికి వర్తించవని అధికారులు సైతం సలహాదారులుగా పని చేయటం కొసమెరుపు ఏది ఏమైనా ఏజెన్సీ ప్రాంతాల్లో కుబేరుడు వ్యాపారం కోట్లలో కొనసాగుతున్న వారి శ్రేయోభిలాషుగా పనిచేసే అధికార యంత్రాంగమై ఎక్కువ అంటూ ప్రజల సైతం విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అక్రమ వ్యాపారస్తులపై నిఘా పెంచాలని పట్టణం వాసులు కోరుకుంటున్నారు.

# శ్రీశ్రీశ్రీ విధుర శేఖర భారతి స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-స్వామివారికి ఘన స్వాగతం పలికే అవకాశం రావడం మా అదృష్టం**

**-రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ మైలారం రాము**



**వేములవాడ, అక్టోబర్, 17, తెలంగాణ పత్రిక:**

సాక్షాత్తు దైవ స్వరూపులు శృంగేరి జగద్గురువులు వేములవాడ కు విచ్చేస్తున్న సందర్భంగా పట్టణ భక్తులు, వివిధ పార్టీ నాయకులు, పుర ప్రముఖులు, కుల సంఘాల పెద్దలు, పత్రిక విలేఖరులు అన్ని రంగాల వారితో చర్చలు జరుపుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనలు తీసుకున్నారు.19-10-2025 ఆదివారం రోజున సాక్షాత్తు ఆది శంకరాచార్యుల శిష్యులైన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుర శేఖర భారతి స్వామి వారు వేములవాడ పట్టణానికి విచ్చేస్తున్న శుభ ముహూర్తమున పట్టణ రజక సామాజిక వర్గం నుండి కూడా భారీ సంఖ్యలో జగద్గురువులు అయినా స్వామివారికి ఘన స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నామని రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము ఆధ్వర్యంలో రజక కులస్తులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేశారు.

# బీసీ రిజర్వేషన్స్ కోసం మద్దతుగా టీజీవీపీ పిలుపు



**భిక్నూర్, అక్టోబర్ 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్నూర్ మండల టీజీవీపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ రేపు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఏదైతే 42 శాతం బీసీ రిజర్వేషన్ కొరకై బీసీ సంఘాలు తలపెట్టినటువంటి తెలంగాణ బందుకు తెలంగాణ విద్యార్థి పరిషత్ బిజెపి సంపూర్ణంగా మద్దతు తెలుపుతా ఉంది అని కాబట్టి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పాఠశాలలు మరియు కళాశాలలో సంపూర్ణంగా బందుకు పిలుపునివ్వడం జరుగుతోంది ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించగలరు అలాగే పాఠశాల మరియు కళాశాల యాజమాన్యాలు ఈ బందుకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ప్రతి ఒక్క పాఠశాల మరియు కళాశాలలో బంద్ పెట్టాలని టీజీవిపి విద్యార్థి పరిషత్ కోరుకోవడం జరుగుతా ఉంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కార్యకర్తలు బిక్నూర్ మండల ప్రెసిడెంట్ భరత్ రాజ్ ధనుష్ రాహుల్ అఖిల్ అబాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌ను కలిసిన మద్దిశెట్టి



**సత్తుపల్లి, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి మండలం అయ్యగారిపేట రెవెన్యూ ప్రాంతంలోని బ్రహ్మంగారి ఆలయం సమీపంలో 5 గుంటల ప్రభుత్వ భూమికి సంబంధించి భారతీయ యువ సేవా సంఘ్ తరపున జాతీయ యువ మోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు శుక్రవారం ఖమ్మం జిల్లా కల్లూరు డివిజన్ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్‌ను కలిశారు. ఈ భూమిని గతంలో 2020లో బిసి భవన్ నిర్మాణం కోసం కేటాయించారని, ఈ ప్రయోజనం కోసం సరైన కేటాయింపును కోరుతూ ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కు మద్దిశెట్టి ఒక మెమోరాండం సమర్పించారు. ఈ విషయమై అసిస్టెంట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, వారంలోపు ఈ విషయం పరిష్కారమవుతుందని హామీ ఇచ్చి, ఈ సమస్యపై వెంటనే దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సహకారం, మద్దతు ఇచ్చినందుకు అసిస్టెంట్ కలెక్టర్ కు ఆర్డీవో కార్యాలయంలోని సిబ్బందికి మద్దిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పలగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న యువకుడు

భిక్నూర్, అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక)



చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన, బిక్కనూర్ మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన జెగన్న గారి ఆకాష్ రెడ్డి (31) గత కొంత కాలంగా తాగుడుకు బానిస అయ్యాడు, పనికి వెళ్లలేక చేతిలో డబ్బులు లేక, తల్లి తో భార్యతో గొడవ పడుతుండేవాడు, ముందు రోజు సాయంత్రం సిద్ధ రామేశ్వర నగర్ సమీపంలో పాయిజన్ తీసుకొని ఇంటికి చేరుకున్నాడు, ఈ విషయం ఆలస్యంగా దగ్గర వాళ్లకు తెలియడంతో వెంటనే అదే రోజు రాత్రి కామారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు, దీంతో గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది, మృతుని బావ కుంట హర్షవర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేశారు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# ఎల్ ఓ సి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ కి చెందిన శివ కుమార్ కుమారుడు కన్నికంటి రుద్విక్ కి మంజూరు ఐన 1 లక్ష 10 వేల రూపాయల LOC నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన నివాసం లో అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ LOC ద్వారా పేద కుటుంబాలకు వైద్యానికి అండగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బంద్ ను విజయవంతం చేయాలి

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక



బీసీ వర్గాల హక్కుల సాధన కోసం రేపు చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ప్రజలు బంద్ ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్రవ్యాప్త బంద్ ఒక శాంతియుత నిరసన రూపమని బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల శ్రేయస్సు కోసం పోరాటం కొనసాగుతుందని, సమాజ అభివృద్ధి కోసం ఇది ఒక ఆవశ్యక దశ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతనుచాటాలని ఆయన అభిప్రాయపడ్డారు.బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# 90 వేల విలువైన టేకు కలప స్వాధీనం...



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 17 :-

ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ ఐఆఫ్స్ కు వచ్చిన సమాచారం పై వారి ఆదేశాల మేరకు ఎఫ్ ఆర్ ఓ టాస్క్ ఫోర్స్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది సిర్చేలమా సిబ్బంది కలిసి గుండాల గ్రామ సమీపంలో లో గల అటవీ ప్రాంతంలో సోదాలు చేసి సుమారు 90 వేల రూపాయల విలువైన 9 టేకు దిమ్మలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ఇచ్చోడ ప్రభుత్వ డిపో కి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు గంటల శ్రీనివాస్ రెడ్డి ఎఫ్ ఆర్ ఓ తెలిపినారు. వారికోచ్చిన సమాచారం లో గుండాలా గ్రామస్తులు అక్రమంగా అడవిలో నరికి వాటిని చెక్కలు సైజులు గా కోయడానికి గుట్ట పై సిద్ధం చేసుకోగా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు పారిపోయిన దుండగుల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.. ఈ సోదాలో డి ఆర్ ఓ అమర్ సింగ్, కవిత బీటు అధికారులు సజన్ లాల్, భీంజి నాయక్, రాకేష్, స్వాతి, డ్రైవర్ సాయికుమార్ బేస్ క్యాంప్ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఎలా ఉండాలి

-విద్యా విలువలను ప్రతిబింబించే విశ్లేషణాత్మక వ్యాసం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 17 పెబ్బేరు పట్టణ కేంద్రం:

గురువు అనేది విద్యా వ్యవస్థలోని హృదయం. ఒక టీచర్ అంటే కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదుబీ ఆయన లేదా ఆమె విద్యార్థుల జీవితాన్ని మార్చే శక్తిగా ఉండాలి. స్కూల్ అనేది పిల్లల రెండవ ఇల్లు. అక్కడ గురువు తల్లిదండ్రుల స్థానంలో నిలుస్తారు. అందువల్ల ఒక టీచర్ విద్యార్థులతో ఉండే విధానం వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**-ప్రేమతో, సహనంతో ఉండాలి**

విద్యార్థి చిన్న వయస్సులో ఉంటాడు. తప్పులు చేయడం సహజం. టీచర్ అవగాహనతో, ప్రేమతో, సహనంతో వారిని సరిదిద్దాలి. "తప్పు చేసిన బాలుడిని శిక్షించక, చక్కగా చూపిస్తే అతను సరిదిద్దుకుంటాడు." ప్రేమతో మాట్లాడే టీచర్ మాటలకు విద్యార్థి చెవులు మాత్రమే కాదు, హృదయం కూడా తెరుస్తాడు.

**-విద్యార్థులను సమానంగా చూడాలి**

సమానత భావం గురువు యొక్క మొదటి గుణం. ఎవరి కుటుంబం ధనవంతమైనదో, ఎవరు పేదవారో అన్న తేడా లేకుండా అందరినీ ఒకే చూపుతో చూడాలి. సమానమైన ప్రవర్తన వల్ల పిల్లల్లో నమ్మకం పెరుగుతుంది, అసూయ తగ్గుతుంది.

ౣమాటల్లో మాధుర్యం, మనసులో నిజాయితీ ఉండాలి

టీచర్ మాటలు విద్యార్థి జీవితంపై ముద్ర వేస్తాయి. కాబట్టి మాటల్లో ఎప్పుడూ సానుకూలత ఉండాలి. "నీకు రాదు" అనే మాట బదులు "నీకు రాగలదు, ప్రయత్నం చెయ్" అని ప్రోత్సహించాలి.

**-మంచి ఆచరణతో ఆదర్శంగా ఉండాలి**



గురువు కేవలం బోధకుడు మాత్రమే కాదు, ఆదర్శవంతుడు కూడా కావాలి. విద్యార్థులు టీచర్ నడవడిక, మాట్లాడే తీరు, వస్త్రధారణ, సమయపాలనను గమనిస్తారు.

"గురువు చూపిన దారిలోనే విద్యార్థులు నడుస్తారు." కాబట్టి టీచర్ తన వ్యక్తిత్వం ద్వారానే పిల్లలలో మంచి విలువలను నాటాలి.

ౣవిద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవాలి

ప్రతి విద్యార్థి వేర్వేరు కుటుంబ నేపథ్యం, ఆర్థిక పరిస్థితి, మానసిక స్థితి కలిగి ఉంటాడు. ఒక టీచర్ వాటిని గమనించి, సహాయం చేయగలగాలి. కొన్నిసార్లు విద్యార్థికి పాఠం కంటే ప్రేమ, ధైర్యం అవసరం అవుతుంది. అప్పుడు గురువు "తండ్రి లా" లేదా "తల్లి లా" ఉండాలి.

**-విద్యలో సృజనాత్మకతను ప్రోత్సహించాలి**

పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి. కవిత్వం, చిత్రలేఖనం, క్రీడలు, సైన్స్ ప్రాజెక్టులు వంటి విషయాల్లో పాల్గొనమని ఉత్సాహపరచాలి. ఇలా చేస్తే విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించుకుంటారు.

**-శిక్షణలో నవతరంగాలు తీసుకురావాలి**

ప్రపంచం వేగంగా మారుతోంది. పాత పద్ధతులతోనే బోధించడం సరిపోదు. టెక్నాలజీ, డిజిటల్ లెర్నింగ్, ఆడియో-వీడియో పాఠాలు, చర్చా పద్ధతులు వంటివి ఉపయోగించాలి. ఈ విధానం విద్యార్థుల్లో ఆసక్తి పెంచుతుంది.

**-విద్యార్థులలో మానవతా విలువలను నాటాలి**

అసలు విద్య అంటే మనిషిని "మంచి మనిషిగా" మార్చే సాధనం. కాబట్టి టీచర్ నిజాయితీ, పరమార్థం, కరుణ, సహాయం, దేశభక్తి వంటి విలువలను పిల్లల్లో నాటాలి.

ౣవిద్యార్థుల విజయాన్ని తన విజయంగా భావించాలి

మంచి గురువు "నా విద్యార్థులు ఎంత బాగా ఉన్నారో, అంతే నేను బాగున్నాను" అని అనుకోవాలి. వారి విజయానికి తాను ప్రేరణ అని గుర్తించాలి. టీచర్ ఇచ్చిన ఒక్క ప్రోత్సాహ వాక్యం పిల్ల జీవితాన్ని మార్చగలదు.

**-సహచర్యం, ఆనందం కలగలిపిన వాతావరణం కల్పించాలి**

కేవలం పాఠాలు కాదు, స్కూల్ జీవితాన్ని సంతోషంగా మార్చే విధంగా ఉండాలి. చిన్న చిన్న ఆటలు, పాటలు, కథల ద్వారా విద్యను ఆసక్తికరంగా చేయాలి. టీచర్ కఠినంగా కాకుండా స్నేహపూర్వకంగా ఉంటే పిల్లలు స్కూల్‌ను ఇష్టపడతారు. టీచర్ ఒక దీపం లాంటివాడు. తాను వెలిగిపోతూ ఇతరులకు వెలుగు ఇస్తాడు. విద్యార్థులతో ప్రేమ, సహనం, సమానత, ఆచరణ, సృజనాత్మకతతో ఉండే గురువు ఒక్కరే వందలాది జీవితాలను వెలుగులోకి తీసుకువస్తాడు.

**"గురువు తల్లి కన్నా గొప్పవాడు, తండ్రి కన్నా దయగలవాడు."**

అందుకే గురువు గౌరవం సమాజం అభివృద్ధికి మూలాధారం...డికృష్ణయ్య పెబ్బేరు హై స్కూల్ ఉపాద్యాయుడు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత మండల ఇన్చార్జి వాయిలాల స్వామి మాదిగ

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 17

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ములుగు జిల్లా ములుగు జిల్లా నూగురు వెంకటాపురం తహసితాసిల్దార్ కిల్దార్ కార్యాలయం ముందు నిరసన.ఎమ్మార్పీఎస్ వెంకటాపురం వాజేడు మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడడాన్ని నిరసిస్తూ నూగురు వెంకటాపురం కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాజరై మాట్లాడుతూ, చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందిఅన్ని. అందువల్ల దేశ



ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారని కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలని అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిమాండ్లను



తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులువేల్పుల మల్లేష్ మాదిగ,మ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ కోగిల మల్లికార్జున్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు యాసం రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,వేల్పుల రాజు మాదిగ,చెన్నం గౌతం మాదిగ పుల్లూరు ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు,

# పద్మ శ్రీ, మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ బి ఆర్ గావాయ్ గారి మీద దాడి నిరసిస్తూ ఇచ్చోడ మండల ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది..

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 17 :-

ఇచ్చోడ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిట్టి రవి మాదిగ మాట్లాడుతూ....మొన్న జరిగిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడిని నిరసిస్తూ దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి శిక్ష నమోదు చేయాలని అలాగే దాడి వెనకాల ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని సుప్రీంకోర్టులో ప్రజాస్వామ్య



వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలని మరియు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తవు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను కోరుతున్నాం.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిరిసిల్ల భూమయ్య మాదిగ, , మచ్చ పోశెట్టి మాదిగ, ,ఆరెపల్లి రవి మాదిగ , ముదుగు శ్రీనివాస్ మాదిగ అన్నెల లక్ష్మణ్ మాదిగ ,చిట్టి ప్రశాంత్ మాదిగ,కల్లెపల్లి నందు మాదిగ ,మరాఠీ నారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# ఖానాపూర్ కేజీబీవీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్/ ఖనాపూర్: అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించి, కూరల రుచిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనును ఖచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. కేజీబీవీ లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తలుపులు, ఇనుప గ్రిల్స్, టాయిలెట్ల మనమ్మత్తులను, ఆరో ప్లాంట్, కిచెన్ రూఫ్ తదితర పూర్తయిన పనులను కలెక్టర్ పరిశీలించారు. కోతులు వస్తున్నాయని ఈ



సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కోతులు రాకుండా వెంటనే మెష్ ఏర్పాటు చేయాలని డీఈ ను ఆదేశించారు. వారంలో ఒకరోజు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ దేగా నిర్ణయించి ఆరోజు పిల్లలతో అదే భాష రోజు మొత్తం మాట్లాడించాలని, దీనితో వారి వకాబులరీ పెరుగుతుందన్నారు . విద్యార్థులతో ముచ్చటించి వారి పట్టణ సామర్థ్యాన్ని



తెలుసుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏమన్నా సమస్యలు ఉంటే ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వేయాలన్నారు.క్రీడల కొరకు వాలీబాల్ బాస్కెట్బాల్, ఖో ఖో కోర్టులు కావాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరగా, తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.తహసిల్దార్ రమేష్, టిఈడబ్ల్యూఐడిసి డిఈ అశోక్, జి ఈ సి ఓ ఫ్లోరెన్స్, ఎం ఈ ఓ శ్రీదేవి స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం ప్రాంగణ అభివృద్ధి పనుల మ్యాప్ ప్రకారం తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఆటంకం కలుగకుండా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు రాష్ట్ర బంద్ కు సేవాలాల్ సేన సంపూర్ణ మద్దతు...

**-నిజామాబాద్ జిల్లా సేవాలాల్ సేన జేఏసి ఆధ్వర్యంలో....**

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 17.

కోటగిరి మండలంలోని దేవునిగుట్ట తండాలో శుక్రవారం నాడు జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు కోలా సీతారాం నాయక్ మండల అధ్యక్షులు వడిత్య తారసింగ్ మాట్లాడుతూ.... శనివారం నాడు రాష్ట్ర బీసీ బంద్ కు బంజారా నాయకుల తరఫున జిల్లా సేవలల్ సేన మండల సేవలల్ సేన తరుపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని వారు ప్రకటించారు. బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించే విషయంలో హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని బీసీ బిడ్డలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం రాజ్యాంగంలోని 9వ. షెడ్యూల్లో చేర్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ అగ్రవర్ణాల నాయకులు పాలకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. బడుగు బలహీన బహుజన బిడ్డలందరూ బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపుతూ అందరూ కలిసి బందులో పాల్గొలని జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ బీసీల ఐక్యతని చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ ఉపాధ్యక్షులు కోర్ర రవి నాయ క్ మండల అధ్యక్షులు వాడిత్య తారసింగ్ నాయక్ ఉపాధ్యక్షులు రామ్ కిషన్ నాయక్ కార్యదర్శి గూగులోత్ సురేష్ ఏ ఐ బి ఎస్ ఎస్ మండల అధ్యక్షుడు పక్కిరా నాయక్ కోర్ర గంగారం హలవత్ కిషన్ మేగవత్ లాల్ సింగ్ నాయక్ గ్రామ పెద్ద లు కుర్ర విట్టల్ నాయక్ కిషన్ నాయక్ సర్దార్ నాయక్ దేవి సింగ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకై నిరంతరం కృషి చేస్తా

**- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**

ముధోల్:17అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ప్రజాసేవకై నిరంతరం కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చనని, ఏలాంటి స్వార్థం లేదని చెప్పారు. ప్రజలకు అందిస్తున్న సేవల్లో రాజకీయ నాయకులు రాజకీయాలు చేయవద్దని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి పేద ప్రజలకు న్యాయం చేసిందన్నారు. సామాన్యునికి ప్రతి వస్తువు పైన అందుబాటులో ఉండేందుకు జీఎస్టీని తగ్గించడంతో మేలైందన్నారు. సోయా రైతులు దళారులకు పంటలను అమ్మ వద్దన్నారు. ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి విన్నవించామని తెలియజేశారు. దీపావళి పండుగ తర్వాత సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, తహసిల్దార్ శ్రీ లత, డిప్యూటీ తహసిల్దార్ తెలాంగ్ రావు,ఆర్ ఐ నారాయన్ పటేల్,మండల బీజేపీ అధ్యక్షులు కోరీ పోతన్న,మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ,నాయకులు జీ. శ్రీనివాస్,తాటివార్ రమేష్, సతీష్ రెడ్డి, సపటోల్ల పోతన్న, జీవన్,కిష్టయ్య, ధర్మపురి శ్రీనివాస్,బత్తి నోళ్ల సాయి,దత్తు తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# బీసీల నోటి కాడి బువ్వను అడ్డుకుంటున్నారు

**-న్యాయమైన హక్కు కోసం మేము పోరాడుతున్నాం**
**-బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి**
**-ఈరప్ప యాదగిరి**

నార్సింగి అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 18న తలపెట్టిన బీసీ జె.ఏ.సి బంద్ ను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ నెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన బంద్లో అన్ని కుల సంఘాలు,పార్టీలకు అతీతంగా పాల్గొనాలని కోరారు.బీసీ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించి చైతన్యవంతం చేయాలని,ఎమర్జెన్సీ మెడికల్ షాపులు మినహా మిగిలిన షాపులు,కాలేజీలు,స్కూల్లు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని అన్నారు.రాజ్యాంగ బద్ధంగా జీవో నెంబర్ 9 విడుదల చేసారని మొదటి రోజు,రెండోరోజు స్టే ఇవ్వలేదని ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినంక స్టే ఇచ్చి బిసిల నోటికాడ బుక్క తీసేసారని విమర్శించారు.రిజర్వేషన్లను అడ్డుకుంటున్న వారికి గట్టి సమాధానం చెప్పాలని, కుల వృత్తులను బంద్ రోజు నిర్వహించకుండా నిరసన తెలిపి, ఉద్యమ కార్యాచరణ ప్రకటించి 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు.



# రాష్ట్ర బీసీ బంద్ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంలా పీఠాలు కదలాలే

**- నేరెళ్ల ఓదెలు మాదిగ**

చిట్యాల, అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక):

శనివారం జరిగే తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకు లు నేరెళ్ల ఓదెలు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రేపు రాష్ట్రవ్యాప్తంగా బీసీల బందుకు ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు తెలియజేస్తూ బీసీ బందులో ఎమ్మార్పీఎస్ ముందు వరుసలో ఉంటుందని బిసి సమాజానికి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించేంతవరకు బీసీల పోరాటం ఆగదన్నారు. బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ ముగింపు కాదని..ఇది ఆరంభం మాత్రమేనన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించడం బీసీల పట్ల వ్యవస్థలు వ్యతిరేకంగా ఉన్నాయనడానికి నిదర్శనమన్నారు. బీసీ బంద్ ద్వారా దేశంలో ప్రకంపనలు సృష్టిస్తామని హెచ్చరించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. సమగ్ర కుల గణనను మొదలుకొని..బీసీ బిల్లును రాష్ట్రపతికి పంపడం..ఆ బిల్లు పెండింగ్ లో ఉండగానే ఆర్డినెన్స్ తేవడం..ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉండగానే..జీవో 9ని తీసుకురావడం వరకు రేవంత్ రెడ్డి చేసిన తప్పిదాల కారణంగానే కోర్టులు బీసీ రిజర్వేషన్లను కొట్టేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సోదరులకు రాజ్యాంగంలో రక్షణ కల్పించినట్లుగానే జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్లుగా రిజర్వేషన్ల అమలును రాష్ట్రాలకే అప్పగించాలని, అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భవిష్యత్తులో జరిగే సుదీర్ఘ పోరాటంలో కులాలు, సంఘాలు, పార్టీలకతీతంగా ఉద్యమించడానికి అందరూ కలిసికట్టుగా మండలంలోని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులందరూ బీసీ బందులో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ పిలుపునిచ్చారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ DEOS రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి కల్లేపల్లి వినయ్ భాస్కర్ కు మాల మహానాడు జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మాల మహానాడు మాల వరియర్స్ తరఫున డి ఈ ఓ ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి కల్లేపల్లి వినయ్ భాస్కర్ కు ఖమ్మం జిల్లా మాల మహానాడు తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు గత 14 సంవత్సరాలుగా ఖమ్మం ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్లో ఆరోగ్యశ్రీ డీఈవోగా పనిచేస్తూ అందరి మన్ననలు పొంది ఎవరు ఏ సహాయం అడిగినా కాదనకుండా తన వంతు సహాయంగా చేసేవాడు వినయ్ భాస్కర్ ఇంకా మంచి ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం మలమహానాడు తరపున దుస్సాల్వతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకమాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కరాటే వేణు నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన పేరం మల్లయ్య జిల్లా గౌరవ అధ్యక్షుడు జెట్టి నవీన్ బాబు జిల్లా ప్రచార కార్యదర్శి పాగ యోనా మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ చిట్యాలమండల కన్వీనర్ గా రామ్ రెడ్డి నియామకం

చిట్యాల, అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక ):



శుక్రవారం రోజు చిట్యాల మండలం లోని చింతకుంట రామయ్య పల్లె గ్రామానికి,చెందిన, ఏలేటి రామ్ రెడ్డిని,యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ, చిట్యాల,మండలం కన్వీనర్ గా ,నియమించినట్లు ఆర్టిఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు, ఆనంతరం రామ్ రెడ్డి మాట్లాడుతూ,అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతి అధికారులకు ప్రశ్నించే గొంతుకనై పని చేస్తానని, పేద ప్రజలకు న్యాయం,జరిగే విధంగా,సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాగా పనిచేస్తుందని అన్నారు.నన్ను ఎన్నిక చేసినందుకు జిల్లా అధ్యక్షుల కి ,జిల్లా కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సాక్షి దినపత్రిక పై దాడులు సరికాదు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 17 దండేపల్లి:

దండేపల్లి ఏపీలో సాక్షి దినపత్రిక పై అక్కడి ప్రభుత్వం దాడులు చేయడం సరికాదని దండేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బండి రవిగౌడ్,ఎడ్ల రాజన్న అన్నారు.ఈ మేరకు దండేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ రోహిత్ దేశ్ పాండే కు వినతి పత్రం అందించారు. సాక్షిపై ఏపీ ప్రభుత్వం దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు గోపతి శ్రీనివాస్ సభ్యులు వెంకటపతి, కుమారస్వామి, వెంకటేష్, సుబాష్, చందు, సత్యం మందల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి



తెలంగాణ పత్రిక అక్టోబర్ 17 దండేపల్లి:

దండేపెల్లి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని శుక్రవారం దండేపెల్లి మండలం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దాడి యత్నాన్ని నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు అనంతరం ఎమ్మార్వో దేశపాండే వినతిపత్రం అందజేశారు. అధ్యక్షుడు మంతెన నవీన్ మాదిగ మాట్లాడుతూ సీజేఐ దళితుడయినందునే దాడి యత్నం జరిగిందని వెంటనే నిందితుడని అరెస్టు చేసి శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపెల్లి బాపన్న మాదిగ, కొల్లూరి సతీష్ మాదిగ, జిల్లపెల్లి వినయ్ రాజ్ మాదిగ మంతెన నిశాంత్ మాదిగ, కొంగల ప్రవీణ్ మాదిగ తదితరులుపాల్గొన్నారు.

## రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)

జన్నారం మండల కేంద్రంలోని జిసిసి గోదాంలో ఉన్న రేషన్ దుకాణాన్ని స్థానిక తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. లబ్ధిదారులకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే పలు రికార్డులను తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సక్రమంగా బియ్యాన్ని అందజేయాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి చౌదరి,కస్తూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 364 లో గల ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనంచేసుకోవాలి



మందమర్రి టౌన్ అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)

మందమర్రి మున్సిపాలిటీ పరిధి సర్వేనెంబర్ 364 లో గల ఎకరం 30 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం పరుచుకోవాలని మంచిర్యాల ఐ డి ఓ సి ప్రాంగణంలో గల మంచిర్యాల జిల్లా సర్వే - ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్(ఏ డి) వద్లూరి శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఇదే అంశంపై మందమర్రి తహసిల్దార్ కి పలుమార్లు వినతి పత్రం సమర్పించినప్పటికీ వారు పట్టించుకున్న దాఖలు లేవన్నారు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేసి లక్షల రూపాయలు అర్జిస్తున్నప్పటికీ మందమర్రి తాసిల్దార్ కి చీమకుట్టినట్టు లేదన్నారు, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఎన్ కన్వెన్షన్ ఫామ్ హౌస్ అక్రమ నిర్మాణమా, లేదా సక్రమ నిర్మాణమా తేల్చాలన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీపీ వ్యాధిగ్రస్తులకు మాత్రాల పంపిణీ

ముధోల్:17అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గడ్డం సుభాష్ బీపీ వ్యాధిగ్రస్తులకు మాత్రాలను ఉచితంగా శుక్రవారం పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా దీర్ఘకాలికంగా బాధపడుతున్న గ్రామానికి చెందిన ముత్యాలొల్ల గంగాధర్, మేకల గంగన్న, ముత్యలొల్ల శంకర్,సావిత్రి,ఓం ప్రకాష్, జల్బా,వచ్చల బాయి, సటవబాయి,అనందులొల్ల రాజు, ఇడపొల్ల పండరి లకు రెండు నెలల బీపీ మాత్రాలను పంపిణీ చేశారు. దీంతో పలువురు మాట్లాడుతూ.. సమాజ సేవకుడు గడ్డం సుభాష్ ప్రతి యేటా తనవంతుగా బీపీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వీడిసి అధ్యక్షులు నారాయణ,మాజీ క్యాషియర్ సాయినాథ్ పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం చేయండి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 17:-



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% చట్టబద్ధ ప్రాతినిధ్యం కోసం బీసీ సంఘాలు పిలుపునిచ్చిన అక్టోబర్ 18నా బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు సాధన కోసం కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని, హైకోర్టులో కేసు గెలిచి తీరుతామని దీమా వ్యక్తం చేశారు కావున అక్టోబర్ 18నా బందులో బోథ్, సోనాల, నేరడిగొండ, బజార్హత్నూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్మిక ,కర్షక, విద్యార్థి,మేధావులు, వర్తక, వ్యాపార ,వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు కళాశాలలు, హోటల్లో యాజమాన్యాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని తెలిపారు.

## ఘనంగా షోయబుల్లాఖాన్ 105వ జయంతి వేడుకలు

-అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్
-సంకెళ్ళు మోస్తున్న మీడియాకు షోయబ్ స్ఫూర్తి
-కొత్తగూడ మండల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక, విలువలు కోసం అలాగే మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన జర్నలిస్టు యోధుడు షోయబుల్లాఖాన్ అని, క్,ప్రస్తుతం మతోన్మాదం దేశ మంతటా మరోసారి ప్రజ్వ రిల్లుతున్న ప్రస్తుత తరుణంలో షోయబుల్లా ఖాన్ పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని, టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి ఆవరణం లో నిర్వహించిన, షోయబుల్లా ఖాన్ 105వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.కె. సల్మాన్ మాట్లడుతూ.. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో చదువు కొని ప్రభుత్వోద్యోగంలో చేరకుండా, ఆదాయం తక్కువైనప్పటికీ జర్నలిస్టు వృత్తిని ఎంచుకున్నాడు. జీహుజూర్ అనకుండా స్వేచ్ఛగా బతకడమే గాకుండా పది మందిని చైతన్య పరిచేందుకు పత్రిక రంగమే గొప్పదని తలిచిండు. మొదట 'తేజ్' అనే పత్రికలో పనిచేసి నిజాం ప్రభుత్వాన్ని, అధికార వర్గాన్ని విమర్శించడంతో దాన్ని నిషేధించారు. ఇవ్వాళ పత్రికా స్వేచ్ఛ ర్యాంకింగ్ ల్లో మొత్తం 180 దేశాలలో ఇండియా 161వ స్థానంలో ఉన్నది. 'రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్' అనే సంస్థ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలిస్టు రవీష్కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్య కృత్యమయిందని, ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీరుడు షోయబుల్లా ఖాన్ ను మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం అని, ఆయన చనిపోయి 80 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నది. రాజ్యాంగం మనకు ఆర్టికల్ 19(1)ఎ లో కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతున్నది. ఇట్లాంటి సందర్భంలో వర్కింగ్ జర్నలిస్ట్ లు అంత షోయబుల్లాఖాన్ లాంటి త్యాగధనుల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలని, ప్రస్తుతం దేశమంతటా రగులిస్తున్న చిచ్చును చల్లార్చాలన్నా, షోయబ్ ఆశయాలు సదా ప్రచారంలో ఉండాలన్నా, ఆయన స్మారకంగా ప్రతియేటా 'హిందూ%-%ముస్లిం' ఐక్యతను కాపాడి, పెంపొందించే ఒక ఉత్తమ జర్నలిస్టుకు తెలంగాణ 'మీడియా అకాడెమి' తరపున అవార్డు ఇవ్వాల్సిన అవసరమున్నది. అంతేగాదు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరమున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరుశురాం, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, రాకేష్, శ్రీహరి, ముఖ్య సలాదారులు సునీల్, రాజు కుమార్, చాపల శ్రీనివాస్, దామెర అశోక్, తాటి సుదర్శన్, దేవేందర్, బిక్షపతి, అశోక్, నరేష్, సుధాకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని

-అక్టోబర్ 18న జరిగే బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు.
-బంద్ కు వర్తక , వ్యాపార వర్గాలు సహకరించాలి
-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు

మోతె అక్టోబర్ 17



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బంద్ లో పాల్గొంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమట్టి పెల్లి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ , విద్య , ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్ , రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్ట కరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు. 77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైన రిజర్వేషన్లు కేటాయించకుండా తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అనగతొక్కుతున్నారు , తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు , రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని, బీజేపీ పార్టీ నాయకులు , ఎంఎల్ఏలు , ఎంపీలు , కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్కు , రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా , బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రప్రభుత్వం అడ్డు కుంటున్నటున్నదని విమర్శించారు. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయన్నారు. ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే , అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి , కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కార మవుతుందని చెప్పారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి , మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య , కక్కిరేణి సత్యనారాయణ , బానోతు లచ్చిరాం నాయక్ , గుగులోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు వీపీవో వ్యవస్థ కల్గి ఉండాలి

-పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి
-శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి
-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)



రాజన్న సిరిసిల్ల సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్ మాట్లాడుతూ నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు,గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను,నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. స్టేషన్ల పరిధిలోని రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల,రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను,కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా,ఇసుక అక్రమ రవాణా,పేకాట,గుడుంబా,పిడియస్ రైస్,వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని,న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం,గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. విపివో లు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పిచాలన్నారు. ఈ యొక్క సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిఐలు మొగిలి,శ్రీనివాస్,నాగేశ్వరరావు,ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జన్నాల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి జడ్పీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యోగా ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవాటు చేసుకుంటే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు రాజేందర్, అజయ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# హాలో ఓసి చలో వరంగల్ ఓసి సంఘాల పిలుపు

-జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి.

-ఓసి జేఏసీ అగ్రకుల పేదల సదస్సు జయప్రదం చేయాలి.

నర్సంపేట అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణం యందు శుక్రవారం రోజున రెడ్డి ఫంక్షన్ హాల్ ప్రాంగణం కార్యాలయం నందు రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఓసి జేఏసీ రెడ్డి, వెలుమా, కమ్మ, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడీ ల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఓసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వడ్డే చిరంజీవి మేడవరపు కమలాకర్ రావు శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఐనవోలు కృష్ణమూర్తి లు పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించాలని మేము ఏ రాజకీయ పార్టీలకు ఏ కులాలకు వ్యతిరేకం కాదు అన్ని కులాలకు ఏ రకంగా నైతే రిజర్వేషన్లు ఇస్తున్నారో ఓసీలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని



జనరల్ స్థానాలలో అందరికీ అవకాశం కల్పించాలని ఈడబ్ల్యూఎస్ పై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టి జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

**డిమాండ్లు**

ఓసి లకు కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన 30% రిజర్వేషన్ కల్పించాలి. జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి, రాష్ట్ర స్థాయిలో అమలుపరచాలి. ఈ డబ్ల్యూ ఎస్ పై జరుగుతున్న దుష్ట ప్రచారాన్ని ఆపు చేయాలి కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలకు ఈ డబ్ల్యూ ఎస్ ఆధారంగా పేదలకు అందించాలి.

అక్టోబర్ 19 ఆదివారం రోజు ఉదయం 10:30 గంటలకు వరంగల్ లో బిర్లా ఓపెన్ మైండ్ ఏసీ హాల్లో జరిగే ఓసి జేఏసీ సదస్సుకు నర్సంపేట డివిజన్ నుండి ఓసి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు గోపు జయపాల్ రెడ్డి కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకుబు రెడ్డి నల్ల మనోహర్ రెడ్డి ఎర్ర జగన్మోహన్ రెడ్డి శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా వంగేటి గోవర్ధన్ గుప్తా చకిలం కృష్ణమూర్తి గుప్తా మేడవరపు కమలాకర్ రావు ఐనవోలు కృష్ణమూర్తి ముడుంబై మాధవాచార్యులు చల్ల నరసింహారెడ్డి బొమ్మనపెల్లి కేశవరెడ్డి బుర్ర మోహన్ రెడ్డి తొగరు మల్లారెడ్డి మోతే తిరుపతిరెడ్డి గోలి నరసింహారెడ్డి వడ్డే చిరంజీవి గుర్రాల రాఘవరెడ్డి కట్కూరి జైపాల్ రెడ్డి చెరుకు పెల్లి గోపాల్ రెడ్డి బొద్దిరెడ్డి నరసింహారెడ్డి జంగా తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన

-డిప్యూటీ డీఎం అండ్ హెచ్.వో డాక్టర్ చందు.

-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్.

హుజురాబాద్ అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బుధవారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్.వో డాక్టర్ చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉన్న అంటూ ధీమాగా ఉండకుండా వైద్యులు సూచించిన బీపీ, షుగర్ వంటి టాబ్లెట్ లు వేసుకునే వారు ప్రతి రోజు ఉపయోగించాలని, ప్రతి 15-30 రోజులకు ఒకసారి వైద్యునితో పరీక్షలకు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడుతాయని, విధిగా పరీక్షలు చేసుకొని, మందులు ఉపయోగించాలని





వారు అన్నారు. సఫాయి కార్మికులు ప్రతి మున్సిపాలిటీకి సిపాయిగా పని చేస్తారని, ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కల్గి ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. కార్డియోపల్మనరీ రీసస్టిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర



ప్రథమ చికిత్స గుండెపోటు, అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం వైద్యుడు తులసీదాసు కార్మికులకు నిశితంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, పారిశుధ్య జవాన్లు, కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# బీసీ బంధువులారా ఏకంకండి - బీసీ బందును విజయవంతం చేయండి

-బీసీల నోటికాడి ముద్దను లాక్కునే కుట్రలను తిప్పి కొట్టాలి

-ప్రజాసంఘాల నాయకులు దామెరకొండ కొమురయ్య,

-మాదాసి సురేష్

ఆత్మకూర్ అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక):

బీసీ బంధువులరా ఏకంకండి బీసీ బందును విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసినందుకు నిరసనగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామెరకొండ కొమురయ్య ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బంద్ కు సంబంధించిన వాల్ పోస్టర్లను వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



బీసీలకు 42% ఎన్నికల్లో తోపాటు విద్యా , ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని కామారెడ్డిలో ప్రకటించినట్లుగా విద్య,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో పొందపరచాలని వారు డిమాండ్ చేశారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కొందరు అగ్రకులాలకు చెందిన వారు ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని వారు కోరారు. బిసీలు చేస్తున్న న్యాయబద్ధమైన ఉద్యమానికి ప్రజా సంఘాలు,కుల సంఘాలు,దళిత సంఘాలు మద్దతుగా నిలవాలని నేటి బంద్ లో వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గోని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గుండెబోయిన బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నదులురి రఘు మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ,సీనియర్ నాయకుడు అర్షం సుధాకర్ మాదిగ,వివిధ సంఘాల నాయకులు మోరే ఐలయ్య,మాదాసి ఎర్ర సూరయ్య,మాదాసి ప్రభాకర్, నాగారపు రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

## డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని ని కలిసిన బీసీ సంఘాల నేతలు. రేపటి బంద్ కి మద్దతు ఇవ్వాలని కోరుతూ గోడ పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే, బీసీ నేతలు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17

అక్టోబర్ 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్‌కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ జేఏసి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కలిసి కోరారు. ఈ మేరకు బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రేపు తెలంగాణ బంద్ కి సంబదించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే. బీజేపీ నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైంది. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అఖిలపక్ష ప్రతినిధులు రాష్ట్రపతి, ప్రధానమంత్రిని కలవాలని పదేపదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినా, కేంద్ర ప్రభుత్వం సమయం ఇవ్వడం లేదు. ఇది కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రజల హక్కుల కంటే





రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు అని విమర్శించారు. హనుమకొండ జిల్లా ప్రజలందరూ, యువత, మహిళలు, సామాజిక సంస్థలు బీసీ బంద్ విజయవంతం చేయాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఈ నెల 23న జరిగే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీల హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమం న్యాయం కోసం చేసే యుద్ధం అందరూ ఐక్యంగా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉమ్మడి జిల్లా బీసీ JAC చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడుక సుమన్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్ లు దాడి మల్లయ్య యాదవ్, వైద్యం రాజగోపాల్, శోభారాణి నాయకులు యుగేందర్ యాదవ్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు



నార్సింగి అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న కాంగ్రెస్ ప్రయత్నానికి హై కోర్టు స్టే విధించగా ఎన్నికలకు బ్రేక్ పడిందినీ గుర్తు చేశారు. అనంతరం పీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు బీసీ జేఏసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా మండల ముస్లిం మైనారిటీ సోదరులు సైతం బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ స్థాయిలో అన్ని కుల సంఘాలు,ప్రజలు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం బంద్ నిర్వహించడం లో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫిషర్మెన్ చైర్మన్ సుధాకర్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజేష్,కాంగ్రెస్ మండల నాయకులు బాచి స్వామి,ప్రభాకర్,జాని తదితరలు పాల్గొన్నారు.

# రసమయి దిష్టి బొమ్మ దహనం





ఇల్లంతకుంట, అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

మాజీ శాసనసభ్యుడు రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆయన దిష్టి బొమ్మను మండల కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు ఆయన కుటుంబ సభ్యులపై రసమయి బాలకిషన్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. రసమయి బాలకిషన్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కరుణాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమల్, ఎస్సి సెల్ జిల్లా నాయకుడు జుట్టు నగేష్, ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేష్, సాయి వర్మ, మల్లయ్య, బడుగు లింగం, బంగారి ఆంజినేయులు, లక్ష్మన్, రవి, దయసాగర్, బాబు, చిక్కుడు సత్యం, రమేష్, శ్రీకాంత్, నర్సయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ బంద్..

-అవాంచనీయ చట్ట వ్యతిరేక,సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

:డీజీపీ బి.శివధర్ రెడ్డి





సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 17:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బంద్‌కు పిలుపు నిచ్చాయి. ఈ నేపథ్యంలో వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. బంద్ పేరుతో అవాంచనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడి నట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని డిజిపి అన్నారు. పోలీస్ సిబ్బంది,నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తాయని,బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని డిజిపిబి.శివధర్ రెడ్డి సూచించారు...

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# రైతు సేవలో మన గ్రోమోర్

-ప్రతాప్ బాల



మోతె అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

శుక్రవారం మండల కేంద్రంలో గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో నూతన భవనాన్ని ప్రారంభించారు గత పన్నెండు సంవత్సరాలుగా రైతులకు సేవ చేయడంలో ముందు నిలిచిందని రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు సకాలంలో అందిస్తూ రైతుల విశ్వాసం చురగొన్నదని రైతులకు ఇంకా మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవటం జరిగిందని మార్కెటింగ్ రిటైల్ అధికారి ప్రతాప్ బాల , ఏరియా మార్కెటింగ్ మేనేజర్ జి తిరుపతి రెడ్డి , ఏరియా మార్కెటింగ్ రిటైల్ కంట్రోల్ అధికారి బాలకృష్ణ , స్టార్ మేనేజర్ రవి కుమార్ గౌడ్ , ఫీల్డ్ అధికారి పి సురేష్ , అకౌంట్ అధికారి ఉప్పలయ్య , అంబేద్కర్ రైతులు సురకంటి మల్లారెడ్డి , వెంకట్ రెడ్డి , జాన్ రెడ్డి , నర్సిరెడ్డి , రామచంద్రు , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు

చిట్యాల,అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు 108 సిబ్బంది సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు తక్షణం సిపిఆర్ ఎలా చేయాలో వివరాత్మకంగా చేసి చూపించారు. ఒక వ్యక్తి అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడం, గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు ఛాతిపై గట్టిగా నొక్కడం ద్వారా అలాగే కృత్రిమ శ్వాస అందించడం ద్వారా మరల గుండె పనిచేసేటట్లుగా చేయొచ్చని తెలిపారు. అలాగే అంబులెన్స్ లో ఉన్నటువంటి అత్యాధునిక పరికరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ టి.నగేష్ కుమార్,పైలెట్ రాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలుర గురుకుల పాఠశాలలో సిపిఆర్ పై అవగాహన సదస్సు




బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 17:-

ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ద్వారా సిపిర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 13 నుండి అక్టోబర్- 17 2025 వరకు సిపిర్ పై అవగాహన సదస్సులు జరుగునున్నాయి. సిపిర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ప్రత్యక్షంగా వివరించడం తెలియజేయడం జరిగింది. అలాగే కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్, రెస్క్యూ బ్రీతింగ్ (సిపిర్)ను ఏ విధంగా చేయాలో చేసి చూపించడం జరిగింది గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారు మరియు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకుని అవకాశం ఉంటుందని ఇచ్చోడ పీహెచ్(కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్) బ్రహ్మానంద రెడ్డి రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ ఆరోగ్య కార్యకర్త లు సుజాత విజయలక్ష్మి ఆశ జలజ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా మాన్కాపూర్ దండారి ఉత్సవాల్లో పాల్గొని సందడి చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 17 :-



ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏఎస్పీ కాజల్ సింగ్ పాల్గొని గిరిజన సంప్రదాయ గుస్సాడి నృత్యం చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ...గిరిజనుల సాంప్రదాయాలు మన సమాజానికి అద్దం పట్టేవి, ఇలాంటి దండారి గుస్సాడి ఉత్సవాలు ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో కీలకం అని అన్నారు, ఈసందర్భంగా ఏఎస్పీ కాజల్ సింగ్ గిరిజన మహిళలతో కలసి ఎంతో ఉత్సాహంతో నృత్యం చేయడంపై గిరిజన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ సర్మేడీలు కలిసి ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ సింగ్ ని శాలువాతో సన్మానించారు, కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ బండారి రాజు, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు గ్రామ పటేల్లు, సర్మేడీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముగ్గురు సంతానం ఉన్న వారిని ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులుగా ప్రకటించినందుకు

-మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,17)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో పలువురు నాయకులు టపాసులు పేల్చి సీఎం , మంత్రులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా నాయకులు ఏనుగుల కనకయ్య, మాట్లాడుతూ రాజకీయ అనుభవం ఉండి ప్రజాసేవలో ముందుకు నడవాలనుకునే నాయకులకు ముగ్గురు సంతానం ఉన్న కారణంగా గత ప్రభుత్వాలు పోటీ చేయకుండా చేయడం తో ఎంతో నిరుత్సహానికి గురయ్యారని. గురువారం అసెంబ్లీలో ముగ్గురు సంతానం ఉన్న వారిని సైతం పోటీ చేయడానికి అర్హులుగా ప్రకటించి నందుకు, ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,ఏనుగుల కనకయ్య, బీసీ ఎస్సీ ఎస్టీ గ్రామ జేఏసీ చైర్మన్ మాడిశెట్టి గంగయ్య,కొప్పుల బుచ్చి రాములు, మాడిశెట్టి జనార్ధన్,నల్ల మోహన్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత

-మండల ఇన్చార్జి వాయిలాల స్వామి మాదిగ

వాజేడు (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 17



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ములుగు జిల్లా ములుగు జిల్లా వాజేడు తహసితాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన.ఎమ్మార్పీఎస్ వాజేడు మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడడాన్ని నిరసిస్తూ వాజేడు కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాజరై మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందిఅన్ని. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారని కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలని అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నం వెంకటయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల బస్పాటి స్వామి, సీనియర్ నాయకులు చందమా ఆదినారాయణ, మాదిగ చెన్నం నరేష్ మాదిగ పుల్లూరు నర్సయ్య, మాదిగ అందరూ పాల్గొనడం జరిగింది.

# వరి పంట మద్దతు ధర పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి , అక్టోబర్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వరి పంటకు మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా పాలనాధికారి ఆశిష్ సంగ్వాన్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, క్యాంప్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పౌరసరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన "వరి పంటకు మద్దతు ధర" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ యొక్క పోస్టర్లు జిల్లాలోని ప్రతీ పి.పి.సి. సెంటర్లకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డి.సి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఏ సురేందర్ తదితరులు ఉన్నారు.

# బుగ్గరామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి







-ఆరుట్ల బుగ్గజాతర సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

-మంచాల మండలంలో రూ. 175 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్ల పంపిణీ

మంచాల అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):-

మంచాల మండలం ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం మంచాల మండలంలోని ఎల్లమ్మతండా,బోడకొండ,ఆంబోత్ తండా గ్రామాల్లో ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద పర్యటించిన ఆయన రూ. 175 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బుగ్గజాతర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లక్షలాదిగా భక్తులు పాల్గొనే బుగ్గజాతర ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,ఆర్డీవో అనంత రెడ్డి,ఏసీపీ కేపీవీ రాజు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,గుండెమోని జయమ్మమల్లేష్,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్,రెడ్డిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్,డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్,కొర్ర పాండు,వింజమూరి ప్రేమాకర్ రెడ్డి,బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య,ఎడమ నరేందర్ రెడ్డి,జెనిగ వెంకటేష్,గోరె వీరేష్,సుంకరి పండరీనాథ్,అనంగల్ల యాదయ్య,రామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి,ఎన్నిదుల సురేష్,దాసరమోని రమేష్,మానిపాటి వెంకటేష్,పంబాల బుగ్గరాములు,మిద్దె శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ,ఎంపీడీఓ బాలశంకర్,ఎమ్మార్వో ప్రసాదరావు,దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్నూర్ పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

భిక్నూర్, అక్టోబర్ 17 ( తెలంగాణ మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు . పాఠశాల పరిస్థితిని సమీక్షించిన అనంతరం కలెక్టర్ స్వయంగా 10 వ తరగతి విద్యార్థులకు సోలార్ సిస్టం పై పాఠం బోధించారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులతో చర్చ జరిపి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పాఠశాలలు విద్యాగణనకు కేంద్ర బిందువులు. ఒక చిన్న మార్పు పిల్లల జీవితాలను మారుస్తుంది. అందుకే తరచూ పాఠశాలలకు వచ్చి విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమవడం అవసరం" అని తెలిపారు.అలాగే, ఈ పాఠశాల నుండి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సందర్శనకు ఎంపికైన ఇద్దరు విద్యార్థినులను కలెక్టర్ అభినందించి, నోట్ బుక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. పాఠశాల యొక్క స్థితిగతుల పైన అలాగే మధ్యాహ్న భోజన పథకం పై ఆరా తీసి మెను ప్రకారం పౌష్టికాహారం ఇస్తున్నారా లేదా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. స్కూల్ వాతావరణం చూసి సంతోషాన్ని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజు,ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ,ఎం.ఈ.ఓ గంగారెడ్డి , పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు పి భవాని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**-ఏఐటియుసి కార్యదర్శి ఓమయ్య**

కామారెడ్డి ,అక్టోబర్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ. జిల్లా కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై . ఓమయ్య గారు హాజరు కావడం జరిగింది ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆయన అన్నారు ఇప్పటికి కింద రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ ఆదానిలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను భారతదేశంలో తీసుకువచ్చి కార్మికులకు కనీస వేతనాలు కనీస కార్మిక హక్కులు చట్టాలను కార్పొరేట్ అంబానీ ఆదరణ అప్పచెప్పారని ఆయన అన్నారు భారతదేశంలో తెలంగాణలో విద్యా వైద్యం ఉపాధి రంగాల్లో 10:00 గంటలు 11 గంటలు పనిచేయించుకుని కార్మికుల శ్రమదోడికి గురవుతున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత 12 సంవత్సరాలుగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు కార్మికులు కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం పొందే పరిస్థితి లేదని కేవలం ఉన్నత వర్గం కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అదే బాటలో రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా కార్మికుల సమస్యలు గాలికి వదిలి ఒక అడుగు ముందుకేసి రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ పిఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని కనీస కార్మికుల హక్కులను కల్పించాలని అసంఘటిత కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని కార్మికులకు కలిస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు. బి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పసుల బాలరాజ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ . ఏఐటీయూసీ. జిల్లా నాయకులు ఎండి రఫీక్ ఎం శ్రీనివాస్ నర్సింగ్ రావు అశోక్ రవి సోఫియా సంగీత సాయిలు ఎం శ్రీనివాస్. ప్రవీణ్ . జి రాజు ఆర్ లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో అణచివేతలు మానాలి

**-సాక్షి ఎడిటర్ ఆర్,ధనుంజయరెడ్డి, పై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి**

**-ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సాక్షి పత్రిక ఎడిటర్ ఆర్. ధనంజయరెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం, ఆపై విచారణ పేరుతో నిర్బంధకాండను విధించి, ఏపీ ప్రభుత్వం కలానికి సంకెళ్లు వేసే విధంగా ప్రవర్తిస్తుందని వక్తలు తెలిపారు. సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, నిర్బంధ విచారణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సాక్షి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ చానళ్లు, పత్రికా విలేకరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. తొలత ఏపీ ప్రభుత్వ తీరును ఖండిస్తూ నాయకులు చేసిన నినాదాలతో పోస్ట్ ఆఫీస్ సెంటర్ మార్మోగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పత్రికలు, చానళ్లపై కేసులు పెట్టడం అంటే భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదాలను ఎత్తి చూపడమే మీడియా బాధ్యతని, అటువంటి మీడియాపై తమకు వ్యతిరేక వార్తలు రాస్తున్నారని ప్రభుత్వా

# ఆగ్రో ఎకాలజీ వ్యవసాయ విధానాల మీద అవగాహన సదస్సు

తెలంగాణ పత్రిక వనపర్తి అక్టోబర్ 17:




పెబ్బేరు పట్టణ: యూత్ ఫర్ యాక్షన్ వారి ఆధ్వర్యంలో కంచిరావుపల్లి రైతు వేదిక దగ్గర ఆగ్రో ఎకాలజీ వ్యవసాయ విధానాల మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎడిఎ) మున్నా కెవికె సైంటిస్ట్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ భవాని వెటర్నరీ డాక్టర్ విజయకుమార్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ కృష్ణయ్య పాల్గొనడం జరిగింది. అలాగే యూత్ ఫర్ అక్షన్ ఆధ్వర్యంలో ఆగ్రో ఏకాదశి విధానంలో వ్యవసాయం చేస్తున్న యువ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్నా మాట్లాడుతూ రాబోవు తరాలలో మనుషులు ఆరోగ్యంగా ఉండాలన్న భూమి ఆరోగ్యంగా ఉండాలన్న వ్యవసాయంలో మార్పులు చాలా అవసరం ఉన్నది దాని కోసం గ్రామాలలో యువకులను వ్యవసాయం చేసేలా ప్రోత్సహిస్తున్నా యూత్ ఫర్ యాక్షన్ వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీలాంటి యువరైతులందరూ కలిసి మీకున్న కొద్దిపాటి పొలంలోని అన్ని రకాల పంటలను పండించుకోవాలి ఒకే రకమైన పంటలు వేయడం వల్ల చాలా వరకు నష్టాలు వచ్చే ప్రమాదం ఉంది వాతావరణ మార్పులను తట్టుకునే శక్తి ఉండదు కనుక అన్ని రకాల పంటలు పండించడమే ముఖ్య ఉద్దేశంగా ఆగ్రో ఎకరాలజీ విధానాలను పాటించాల్సిన అవసరం ఉంది కనుక ఈ ఆగ్రో ఏ కాలేజ్ విధానంలో వ్యవసాయం చేస్తున్న యువ రైతులందరికీ ప్రభుత్వ పథకాలలో సబ్సిడీ రుణాలైనా సరే యాంత్రిక పరికరాలైన అందించే విషయంలో మొదటి ప్రాధాన్యత ఇస్తానని ప్రభుత్వం తరపున తెలియజేస్తున్నాను అని చెప్పడం జరిగింది. అనంతరం ఆగ్రో ఏ కాలేజీ విధానాలను వివరించే పుస్తకం టూల్ బుక్కును రిలీజ్ చేయడం జరిగింది.. కార్యక్రమంలో అధికారులతోపాటు యూత్ పర్యాక్షన్ ప్రతినిధులు ఆర్.వెంకటేష్, రాంబాబు, సూర్యకళ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

**-ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్,ములకలపల్లి రవి మాదిగ**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం తాసిల్దార్, కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం దళితుల ఆత్మగౌరవ నిరసన నిర్వహించడం జరిగింది.అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి చేయడం దుర్మార్గమని చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి అనాగరిక మైనదని. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందిఅన్ని. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి గారు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి జరిపించాలని డిమాండ్ చేశారు ఇలాంటి చర్యలకు పాల్పడిన రాకేష్ కిషోర్ ని దేశద్రోహిగా పరిగణించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని కొత్తగూడెం తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం అనంతరం డీటీ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, దాసరి సారథి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, దాసరి శ్రీను మాదిగ, పూర్ణచందర్రావు, అవుటుపల్లి రాంబాబు, కందుకూరి రమేష్, కొప్పుల యశ్వంత్, దాసరి సుగుణ మాదిగ, హైదరాబాద్ శీను, ములకలపల్లి సుదర్శన్, మిరియాల మౌనిక,కొప్పుల శేషగిరిరావు, సాహిత్య,తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ హెూమియోపతి కాలేజీలో ప్రారంభమైన హెూమియోపతి ఎక్స్పో 2025

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక







రామంతపూర్ లో గల హెూమియోపతి కాలేజీలో ఏర్పాటు చేసిన హెూమియోపతిఎక్స్పో కార్యక్రమాని శుక్రవారంఉదయం 10 గంటలకు ప్రారంభించారు మొదటగా సాంస్కృతి కార్యక్రమాలతో ప్రారంభమై అనంతరం ప్రార్థన తదుపరి ఎక్స్పో గురించి కళాశాల ప్రిన్సిపల్ అండ్ లింగరాజు ముఖ్య అతిథులు మనీలాల్ ఎమ్మెన్నార్ కాలేజ్ ప్రిన్సిపల్ సంగారెడ్డి గోరంటాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొని తొమ్మిదో తరగతి పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశంలో మాట్లాడుతూ బి హెచ్ ఎం ఎస్ ఈక్వల్ టు ఎంబిబిఎస్ అని ప్రతి ఒక్కరు బిహెచ్ఎంఎస్ ఇంపార్టెంట్ ఇచ్చి ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాంస్కృత కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు కళాశాల ప్రిన్సిపల్ లింగరాజు సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు స్కూల్ తొమ్మిదవ పదవ తరగతి విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ శ్రేణులు కదలి రావాలి, కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన,కామారెడ్డి డిక్లరేషన్, కు కట్టుబడే ప్రభుత్వం,42% బీసీ రిజర్వేషన్, రూపుదిద్దిందని.,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.స్థానిక అయ్యప్ప నగర్ లోని,మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో,కొత్వాల, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో,బీసీ లకు 42 శాతం, రిజర్వేషన్లు తీర్మానించిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనిని వ్యతిరేకించిందని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఈ నెల 18వ తేదీన,తెలంగాణ బంద్ కు, పిలుపునిచ్చిందని,పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మద్దతు ప్రకటించారని కొత్తగూడెం నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు బంద్ ను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,కొత్వాల, అన్నారు.

ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు, ఉండేటి శాంతి వర్ధన్,ఎస్.కె చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను,ఎస్.కె గద్దర్ భాషా,కటుకూరి శేఖర్ బాబు,బట్టు ప్రవీణ్, బట్టు వీరు, తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో మండల కేంద్రంలో 42% బీసీ రిజర్వేషన్ల కోసం బంద్‌కు పిలుపు



భీమారం తెలంగాణ పత్రిక అక్టోబర్ 17

42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా, జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున భీమారం మండలం పరిధిలోని బీసీ కుల సంఘాల నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రిజర్వేషన్ల ఆవశ్యకత, ఉద్యమ కార్యాచరణ గురించి నాయకులు చర్చించారు. బీసీల ఆవేదనను, హక్కుల పోరాటాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు గట్టిగా తెలియజేయాలని తీర్మానించారు. ఇందులో భాగంగా, శనివారం రోజున రాష్ట్ర స్థాయిలో జరిగే బీసీ బందును భీమారం మండలోని బీసీ లందరు ఏకమై బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, న్యాయబద్ధమైన తమ డిమాండ్‌ను సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని బీసీ కుల సంఘాల పెద్దలు, సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో శనివారం జరిగే బంద్ కార్యక్రమంలో పాల్గొని, తమ ఐక్యతను చాటిచెప్పాలని వారు కోరారు. బీసీల ఆత్మగౌరవాన్ని, హక్కులను పరిరక్షించేందుకు ఈ ఉద్యమం కీలకమని నాయకులు ఉద్ఘాటించారు. ఈ బంద్ ద్వారా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని బీసీ సంఘాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మండల బిసి కుల సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణగా విద్యనభ్యసించాలి

**-శ్రీ డాక్టర్ సరస్వతి ఆనంద్ పరివార్ మహారాజ్ బ్రహ్మేశ్వర్**

ముధోల్:17అక్టోబర్(తెలంగాణ పత్రిక)





విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసించాలని శ్రీ డాక్టర్ సరస్వతీ ఆనంద్ పరివార్ మహారాజ్ బ్రహ్మేశ్వర్ స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 275 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని విద్యను అభ్యసించినట్లయితే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ మంచి స్థాయిలో ఎదగాలన్నారు సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. అనంతరం స్వామీజీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీత శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, స్వర్ణలత,నీరజ,అంజుమ్, కొక్కుల గంగాధర్ , సరితా దేవి లక్ష్మి, కవిత తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## బీసీ తెలంగాణ రాష్ట్ర బంద్ ని విజయవంతం చేయండి



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 17

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్స్ కలిపిస్తూ ఇచ్చిన జిఓ ను రాష్ట్ర హైకోర్టు నిలుపుదల చేసిన కారణం గా అక్టోబర్ 18వ తేదీ, శనివారం తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు బంద్ కు పిలుపు ఇచ్చారు. ఈ బంద్ కి అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతి పక్ష పార్టీలు కూడా మద్దతును ప్రకటించాయి. ప్రజలు స్వచ్ఛందంగా బంద్ కి సహకరించాలి అని దమ్మపేట ప్రజలకు, వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు, వ్యాపారస్తులకు శుక్రవారం బీసీ కులాల ప్రజలు తెలియచేశారు. బీసిలు చేసే బంద్ కు మద్దతుగా ప్రతీ సామాజిక వర్గ ప్రజలు సహకరించవలసినదిగా అని దమ్మపేట గ్రామ బీసి బంధువులు కోరారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపి ప్రభుత్వం

-బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పోదాం వీరయ్య

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 18న జరగబోయే బీసీ బంద్ కు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది,టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇచ్చిన ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీ తరపున బీసీ బంద్ కు పూర్తి మద్దతు తెలుపుతూ, అన్ని స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బంద్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనవలసిందిగా కోరుచున్నాము, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమే,బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైంది,రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంగా రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలిసి ఈ అంశంపై విజ్ఞప్తి చేసేందుకు పదేపదే లిఖితపూర్వకంగా అభ్యర్థించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అనుమతి ఇవ్వకపోవడం దురదృష్టకరం. అందువల్ల, బీసీ హక్కుల పరిరక్షణ కోసం, బిజెపి వైఖరిని వ్యతిరేకిస్తూ రేపు జరిగే బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని కోరుతున్నాను.పొదెం వీరయ్య,అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

## నేటిబంద్తో బీసీల తడాఖా చూపిస్తాం

-కామారెడ్డి బీసీ జేఏసీ



కామారెడ్డి, అక్టోబర్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రేపటి బంద్తో బీసీల తడాఖా చూపిస్తామని కామారెడ్డి బీసీ జేఏసీ తెలిపింది. పట్టణంలోని ఆర్అండ్బీ గెస్ట్ హౌస్లో శుక్రవారం బీసీ జేఏసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపు జరగబోయే బీసీ జేఏసీ బంద్లో సబ్బండ వర్గాలు పాల్గొని బంద్ను విజయవంతం చేయాలని కోరారు.

**స్వచ్ఛందంగా బంద్లో పాల్గొనాలి**

విద్య, కిరాణ, వాణిజ్య, వర్తక, ఆటో సంఘాలందరూ స్వచ్ఛందంగా బంద్లో పాల్గొనాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బంద్ పాటించి గ్రామస్థాయి నుండి జిల్లా కేంద్రం వరకు నిరసనలు తెలిపి బీసీల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్, డీఈవో, ఎన్జీవో, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుల మద్దతు కోరుతూ వినతిపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. 'మేమెంతో మాకంత' అనే నినాదంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సాధించే వరకు నిరంతరం ఉద్యమిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ బంద్ ద్వారా బీసీల సత్తా ఏమిటో ఢిల్లీకి సెగ తగిలేలా నిరూపిస్తామని పేర్కొన్నారు. రేపటి బంద్ కోసం ఉద్యమ స్ఫూర్తితో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీజేఎస్, సీపీఐ, సీపీఎం, సీపీఎంఎల్, ప్రజాపంత్, ఎల్హెచ్పీఎస్ నాయకులు పాల్గొని విజయవంతం కోసం ప్రణాళికా రచించడం జరిగిందన్నా

## కొట్టే రాజశేఖర్ కు బిఎస్ఎన్ఎల్ వారి ఘన సన్మానం

అక్టోబర్ 17 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామానికి చెందిన కొట్టే రాజశేఖర్ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా బిఎస్ఎన్ఎల్ కంపెనీలో కృషి చేసి సంస్థ అభివృద్ధికి ఎంతో సేవలు అందించారు. వారి నిస్వార్థమైన సేవలు ఉత్తమ పనితీరు కనుగొని ఖమ్మం జిల్లా బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఆఫీస్ వారు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించి శాలువా కప్పి ప్రశంసాపత్రాన్ని గుర్తింపు పురస్కారాన్ని అందించారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కొట్టే రాజశేఖర్ సేవలను విశిష్టత సంస్థలో మానవీయ విలువలు కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడంలో ముందుంటారు వారి కృషి వల్ల సంస్థ నూతన స్థాయికి చేరుకున్నారు టీమ్ వర్క్ సాంకేతిక పరిజ్ఞానం నిబద్ధత వంటి అంశాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు సహోద్యోగులు అందించిన సేవలను గుర్తించి వారిని బహుమతులతో ప్రోత్సహించి అభినందించారు

## 42% శాతం BC రిజర్వేషన్ బంద్ కు మా సంపూర్ణమద్దతు

-కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్

కామారెడ్డి, అక్టోబర్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభఆధ్వర్యంలో శనివారం జరిగే బంద్ లో పాల్గొని విజయవంతం చేయని,అధ్యక్షులు బట్టు విఠల్, ముదిరాజ్ పిలుపు ఇచ్చారుఅలాగే ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కొరివి.. కొరివి నర్సింలు బిబిపేట చెందిన జిల్లాల్లో మండలంలో పిలుపు ఇవ్వడం జరిగింది అధ్యక్షుల ఆదేశాల మేరకు బంధు ప్రకటించాలని ఆయన కూడా పిలుపు ఇవ్వడం



జరిగింది జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల్లోని, ముదిరాజ్ ,నాయకులు కలిసి కట్టుగా బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొని, విజయ వంతం,చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విఠల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. 42% శాతం బిసి రిజర్వేషన్ అమలుచేయాలని తెలంగాణ జిల్లాలోని అన్ని బిసికులాల ఐక్య వేదిక ఆధ్వర్యం లో ఈనెల 18వ తేదీన శనివారం రోజున,తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లా లో అన్ని మండలాల్లో బిసికులాల ఐక్య వేదిక ఆధ్వర్యం లో సమావేశం ఏర్పాటు చేసి సంపూర్ణంగా బంద్,కార్యక్రమంలో వివిధ బిసి కులాల నాయకులకు పిలుపునిచ్చారు రాష్ట్ర బంద్ కార్యక్రమంలో ప్రతీ కులం BC బిడ్డలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఇట్టి బంద్ కు వ్యాపార, వాణిజ్యసంస్థలు సబ్బండ వర్గాల ప్రజలు మద్దతు, ఇవ్వాలని కోరారు

## జిల్లా కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం, అందజేసిన

-తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు, బరగడి దేవానందం, మల్లెల రామనాథం

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,స్థానిక సంస్థల ఎన్నికల్లో,రాజకీయ,విద్యా, ఉద్యోగ రంగాలలో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును-9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయించ వలచినదిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నపము. మహోదయా, వెనుకబడిన వర్గాలకు (బీసీలు) రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లను పెంచాలని ఎంతోకాలంగా జరుగుతున్న ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి



తీసుకుని సమగ్ర కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును, అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించినది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో చట్టం చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఫలితంగా బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో నష్టం కలుగనున్నది. కావున,ఈబిల్లును కేంద్ర, రొష్ట్ర ప్రభుత్వాలకు పంపించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్పించి అమలు చేయించ వలచినదిగా కోరుతున్నాము. అభివాదములతో, బరగడి దేవదానం, జిల్లా-అధ్యక్షులు తెలంగాణ జన సమితి పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి

-తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జునరావు

ఆత్మకూర్ అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో ఉన్న రాష్ట్ర రక్షిత కట్టడమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం సందర్శించారు.ఆలయాల స్థితిగతులను పరిశీలించిన అనంతరం, వాటి అభివృద్ధి కోసం పురావస్తు శాఖ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు పర్యాటకులకు ఆలయాల చరిత్ర తెలియజేసే విధంగా సైన్ బోర్డులు, వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఆలయ



గోడలపై ఉన్న వైట్వాష్ను వెంటనే రసాయనిక శుద్ధి (కెమికల్ క్లీనింగ్) చేసి, శిల్ప సంపదను మరియు చరిత్రను భక్తులు, పర్యాటకులు స్పష్టంగా చూడగలిగేలా చేయాలని ఆదేశించారు. దేవాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసిన తర్వాత సంచాలకులు ఈ దేవాలయం యొక్క అభివృద్ధికి కావలిచినా ఆర్థిక పరమైన అంచనాలను తయారు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపుతామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులతో పాటు ఉపసంచాలకులు డాక్టర్ పి. నాగరాజు, ఎన్. నర్సింగ్ నాయక్, సంచాలకుల సాయి కిరణ్ అయ్యగారు గందే సంపత్ , మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల అధికార ప్రతినిధి ఎం ఏ గఫూర్,మారపెల్లి రాజన్న,కమిటీ అధ్యక్షులు నిమ్మల నాగరాజు,ఉపాధ్యక్షులు మత్తి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి దేశవతు రాజేందర్, నూతన గంటి సతీష్, ఓన్నాల చిన్ని,వటుకుల రవీందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల బంద్ కు ముదిరాజ్ సంఘాల సంపూర్ణ మద్దతు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 17 :-

42 శాతం రిజర్వేషన్ ల అమలు కోసం ,"జస్టిస్ ఫర్ బీసీ " పేరుతో బిసి సంఘాల జేఏసీ నిర్వహిస్తున్న బంద్ కు మన ముదిరాజ్ మహాసభ అఖిలభారత కోలి సమాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతును తెలియజేశారు .ఈ మేరకు గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అఖిలభారత కోలీ సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ ,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు దార్ల శ్రీనివాస్ ముదిరాజ్



తదితరులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు రిజర్వేషన్ల సౌకర్యం లేక అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఈనెల 18న బీసీ సంఘాలు చేపట్టిన బందుకు తమ సంఘాలు సంపూర్ణ మద్దతుని తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ బందులో ముదిరాజు శ్రేణులు అందరు కూడా పాల్గొని మద్దతు తెలియజేసి బంధును విజయవంతం చేయాలని వారు కోరారు .42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి ఈగల పొచ్చన్న , తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి భగవండ్లు ముదిరాజ్ పట్టణ మాజీ కార్యదర్శి ఓరగంటి శ్రీనివాస్ మాజీ కోశాధికారి ఇండ్ల భూమన్న ముదిరాజ్ ముదిరాజ్ సంఘం నాయకులు , జి.గంగన్న ముదిరాజ్, మందుల దాసు ముది రాజ్ మాడవేని మోహన్ ముదిరాజ్, దయ్యాల సంతోష్ ముదిరాజ్,కొండ వెంకటి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపును కాపాడుకోవడానికి సరైన పోషకాహారం తీసుకోవడం మంచిది




-ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

-జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు అధికారులకు,సిబ్బందికి ఉచిత కంటి పరీక్షల శిబిరంలో పాల్గొన్న, జిల్లా ఎస్పీ

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, హేమచంద్రపురం హెడ్ కోటర్స్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు.ప్రస్తుతం మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువ కావడం ద్వారా మన కంటి చూపులో సమస్యలు త్వరగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ కంటి చూపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వీలైనంత తక్కువగా మొబైల్ ఫోన్ వాడుతూ,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వైద్యులు సూచించినట్లుగా పరీక్షలు చేయించుకుని కంటి చూపు లోపాలు లేకుండా చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగ్గా



కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు.పోలీసు అధికారులు,సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు.అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్,డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ తో పాటుఆర్ఐలు,సుధాకర్,నరసింహారావు,కృష్ణారావు,లాల్ బాబు మరియు ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.